
పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# వానాకాలం పంట సేకరణ లక్ష్యం



## 65 లక్షల టన్నులు: మంత్రి ఉత్తమ్

## అక్టోబరు 15 నుంచి 8,283 కేంద్రాల్లో కొనుగోళ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** వానాకాలం వరిసాగులో రూ.18,250 కోట్ల అంచనా విలువతో 65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. అక్టోబరు 15 నుంచి వడ్ల కొనుగోళ్లు ప్రారంభమవుతాయని తెలిపారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "కొనుగోలు కేంద్రాలను అక్టోబరు ఒకటి నాటికే సిద్ధం చేయాలి. ధాన్యం విక్రయించిన వెంటనే చెల్లింపులు జరిగేలా చూడాలి. రాష్ట్రవ్యాప్తంగా 3,180 ఐకేపీ, 4,372 ప్రాథమిక -6లో



# హామీలు గాలికొదిలేసి..! యువత భవిష్యత్తుతో చెలగాటమా..?

## కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలన అంటూ బీఆర్ఎస్ పోరుబాట..

- కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీగా బైకు ర్యాలీ..
- రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది..?..
- జాబ్ క్యాలెండర్ ఊసేది..? నిరుద్యోగ భృతి ఏదీ..? అంటూ ప్రశ్నలు..!
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్..
- జీవో 97ను తక్షణమే రద్దు చేయాలన్న బీఆర్ఎస్ శ్రేణులు..
- యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్..
- నిరుద్యోగుల అరెస్టులు ఆపాలి.. ఉద్యోగాలు ప్రకటించాలి..
- యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరిక..
- హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని ఆరోపణ..

-5లో

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 1000 రోజుల పాలనపై సంబరాలు చేసుకుంటున్న తరుణంలో.. బీఆర్ఎస్ నిరసన సెగ, కొంత ఇబ్బందిగా తయారైనట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులుమండిపడ్డారు..రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రూ.4 వేల నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు..ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు జీవో నెం.97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తుంటే అరెస్టులతో అణచివేయడం సరికాదన్నారు..కేటీఆర్ పిలుపుతో కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బైకు ర్యాలీలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. యువతను మరోసారి మోసం చేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.. సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 5:



# విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం

- పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్
- బదిలీలపై జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్న సీఎం
- రెండేళ్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- సాంకేతిక విద్యకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్న రేవంత్
- పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోం దన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటె క్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు.
విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తు న్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు.కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.



# కొత్త పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించి, కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే డిసెంబరు 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2026' ఏర్పాట్లు, రోడ్‌షోలు, ఎంవోయూలపై పరిశ్రమలశాఖ డైరెక్టర్ కార్యాలయంలో శనివారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను మరింత బలోపేతం చేసేలా.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా పలు పాలసీలను గ్లోబల్ సమిట్‌లో ఆవిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నాం. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను విశ్వవ్యాప్తం చేసేలా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమిట్‌కు విస్తృత ప్రచారం లభించేలా రోడ్‌షోలను నిర్వహించేందుకు -6లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అనుమతులు స్టిల్ట్+2..! నిర్మాణం స్టిల్ట్ +4..! -కూల్చివేతలు సరే..!

# దుండిగల్ సర్కిల్ సిఎంసి పర్యవేక్షణ ఏది..?




పర్మిషన్ ఒకరకం.. నిర్మాణం మరోరకంగా స్టిల్ట్ ప్లస్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని.. స్టిల్ట్ ప్లస్ 4 అంతస్తుల నిర్మాణం, జరిగేంత వరకు టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణ లేదా..? మల్లంపేట్ చైన్‌మెన్ ఏం చేస్తున్నారు..? నిర్మాణం దశలవారీగా జరుగుతుంటే అక్రమ అంతస్తులు పూర్తయ్యే వరకు గుర్తించలేదా..? గచ్చిబౌలి ఘటనతో అప్రమత్తమైన సిఎంసి కమిషనర్ చర్యలకు ఆదేశాలు.. సెల్లార్లు, అదనపు అంతస్తులు.. సెట్‌బ్యాక్ ఆక్రమణల ఉల్లంఘనలు నిర్మాణ దశలోనే ఎందుకు అడ్డుకోవడం లేదు..? ఏ తరహా నిబంధనలు ఉల్లంఘించినా..! చర్యలు అంటే స్లాబ్‌లకు రంధ్రాలేనా..? ఇవికూడా గతంలో అక్రమ కట్టడాల వలె మళ్ళీ నిర్మిస్తారా..? ఇప్పటికే దుండిగల్ సర్కిల్‌లో ఓ ప్రత్యేక సాంప్రదాయం కొనసాగుతుందని తెలిసిందే..! కూల్చినవి మళ్లీ కట్టుకునే సంస్కృతిని అక్రమార్కులు అలవాటు చేసిందే సంబంధిత అధికారులేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అందుకు కళ్ళముందు సాక్ష్యంగా ఉన్నాయని, గతంలో కూల్చిన నిర్మాణాలు తిరిగి వెలుస్తుంటేనే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అధికారులపై ఆరోపణ గుప్పుమంటున్నాయి.. తాజా కూల్చివేతలు మళ్ళీ నిర్మాణం చేపట్టరని గ్యారంటీ..? కమిషనర్ ఆదేశాలుంటేనే చర్యలా..? సర్కిల్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఎందుకు ఉండకూడదు..?అన్న ప్రశ్నలే ప్రధానంగా తలెత్తుతున్నాయి..
సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 5:

- దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఆధ్వర్యంలో శనివారం స్లాబ్‌లకు రంధ్రాలు..
- కూల్చివేతలు చేపట్టినా..! మళ్ళీ నిర్మించు కోవడం మామూలేగా..? ప్రశ్నల వెల్లువ..!
- అక్రమ భవన నిర్మాణం ఎక్కడ, అన్న స్పష్టత లేని పత్రికా ప్రకటన విడుదల..

-7లో






కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ..

బైకు ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ, బండారి మహేందర్ యాదవ్..

# హామీలు గాలికొదిలేసి..! యువత భవిష్యత్తుతో చెలగాటమా..?

## కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలన అంటూ బీఆర్ఎస్ పోరుబాట..

- కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీగా బైకు ర్యాలీ..
- రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది..?..
- జాబ్ క్యాలెండర్ ఊసేది..? నిరుద్యోగ భృతి ఏదీ..? అంటూ ప్రశ్నలు..!
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్..
- జీవో 97ను తక్షణమే రద్దు చేయాలన్న బీఆర్ఎస్ శ్రేణులు..
- యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్..
- నిరుద్యోగుల అరెస్టులు ఆపాలి.. ఉద్యోగాలు ప్రకటించాలి..
- యువతను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరిక..
- హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని ఆరోపణ..

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 1000 రోజుల పాలనపై సంబరాలు చేసుకుంటున్న తరుణంలో.. బీఆర్ఎస్ నిరసన సెగ, కొంత ఇబ్బందిగా తయారైనట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులుమండిపడ్డారు..రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రూ.4 వేల నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు..ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు జీవో నెం.97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.**
**నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తుంటే అరెస్టులతో అణచివేయడం సరికాదన్నారు..కేటీఆర్ పిలుపుతో కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ భారీ బైకు ర్యాలీలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. యువతను మరోసారి మోసం చేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు..** సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 5:





బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నేత..

### పథకాల హామీలకు.. అమలుకు పొంతన లేదు: బీఆర్ఎస్ శ్రేణులు..

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యువతను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలకు పొంతన లేదని విమర్శించారు.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఆ హామీలను విస్మరించిందని ఆరోపించారు.. రూ.4 వేల నిరుద్యోగ భృతి, యూత్ డిక్లరేషన్ అమలుపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.. విద్యార్థుల విద్యాభ్యాసానికి కీలకమైన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.. ఉద్యోగ ప్రకటనల కోసం నిరుద్యోగ యువత ఆందోళనలకు దిగుతున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించకుండా పోలీసుల ద్వారా అరెస్టులు చేయించడం సరికాదన్నారు..




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 1000 రోజులు గడిచిన పాలనపై, బీఆర్ఎస్ నిరసన జ్వాలలు రగులుతున్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజుల పాటు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ సూచనల మేరకు, శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.. గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ నేత, బీఆర్ఎస్వీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ ర్యాలీని ప్రారంభించారు.. భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ఐడీపీఎల్ ఎక్స్‌రోడ్స్ వరకు ర్యాలీగా తరలివెళ్లారు..

### వ్యక్తిగత విమర్శలకే కాంగ్రెస్ నేతలు ప్రాధాన్యత..?

జీవో 97ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.. విద్యార్థులు, యువత ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న నిర్ణయాలపై బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిపక్షంపై వ్యక్తిగత విమర్శలకు దిగడం కంటే, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు.. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ అనేక సందర్భాల్లో పదవులను సైతం తృణప్రాయంగా వదులుకున్నారని, రాజీనామాలు ఆయనకు కొత్త కాదని పేర్కొన్నారు.. నేటితరం యువత కాలంతో పోటీ పడుతూ ముందుకు సాగుతోందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఒకసారి మోసపోయిన యువత మరోసారి అదే పరిస్థితిని అంగీకరించే స్థితిలో లేదని నాయకులు అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి యువత తగిన సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన మరియు విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థులు, యువకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



- కృషి విద్యా సంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..
- ఏఐ సాంకేతికతలకు సైతం ఉపాధ్యాయుడు ప్రత్యామ్నాయం కాదు..
- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కృషి గ్రూప్ నివాళులు..
- ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసిన యాజమాన్యం..
- విద్యార్థుల భవిష్యత్తులో గురువుల పాత్ర అతుల్యమైనదన్న డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్..
- వంద ఏఐ సాంకేతికతలు వచ్చినా.. ఒక టీచర్‌కు ప్రత్యామ్నాయం కదని వ్యాఖ్య..
- ఆటల పోటీలు, విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలతో సందడిగా సాగిన వేడుకలు..


మహనీయుని వేడుకల్లో పాల్గొన్న కృషి గ్రూప్ విద్యార్థులు.

# గురువే భావి తరాలకు మార్గదర్శి

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు, డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఘన నివాళులు..


సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘనంగా నివాళులు అర్పించిన పాఠశాల యాజమాన్యం..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 5: విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని కృషి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ పారంకి అన్నారు. సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా.. వంద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతలు కలిసి కూడా ఒక ఉపాధ్యాయుడి స్థానాన్ని భర్తీ చేయలేవని ఆయన పేర్కొన్నారు.. శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కృషి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.. ఈ సందర్భంగా కృషి సంస్థల డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ పారంకి మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. గురువుల పట్ల ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గౌరవభావంతో మెలగాలని సూచించారు..వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు సందడి చేశాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పారంకి నాదియా, ప్రిన్సిపాల్ వి.ఎన్.వి.వి. లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఇన్‌ఛార్జ్ మహేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలు ఘనంగా, విజయవంతంగా ముగిశాయి..



పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయులు శ్యామ్ దంపతులకు సత్కారం..



కృషి పాఠశాల ఉపాధ్యాయుల బృందం..

# వానాకాలం పంట సేకరణ లక్ష్యం

-3 పేజి తరువాయి

వ్యవసాయ సహకార సంఘాలు, 731 ఇతర కలిపి మొత్తం 8,283 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటవుతాయి. నవంబరు, డిసెంబరు నెలల్లో ధాన్యం భారీగా రానున్న నేపథ్యంలో గోదాములు, గన్నీ సంచులు, రవాణా వాహనాలు, హమాలీలు, తూకం, నాణ్యత నిర్ధారణ పరికరాలను ముందుగానే సిద్ధం చేయాలి. కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 చెల్లించనున్నాం. దీనికి అదనంగా రాష్ట్రం గుర్తించిన ఏడు సన్న రకాలకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తాం. బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, జైశ్రీరామ్, హెచ్ఎంటీ-సోనా, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాలకు బోనస్ వర్తిస్తుంది. ప్రస్తుత సీజన్‌లో 119.57 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్న అంచనాలున్నాయి. ఇందులో 45 లక్షల టన్నులు సన్నాలు, 20 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేయనున్నాం' అని పేర్కొన్నారు. సమావేశంలో పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి

-3 పేజి తరువాయి

ప్రణాళికలు రూపొందించాం. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలపై ఈ సమిట్ వేదికగా పారిశ్రామికవేత్తలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. సమిట్‌లో కుదిరిన ఎంవోయూలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా చొరవ తీసుకుంటున్నాం. భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలకు ఈ సమిట్‌లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నాం. విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా లాజిస్టిక్స్, ప్రోటోకాల్, హాస్పిటాలిటీ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాం. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా.. ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు, గడువులు నిర్దేశించాం. ప్రత్యేక కమిటీలను నియమించాం. నిర్దేశిత గడువులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నాం" అని వివరించారు.

## అనుమతులు స్టిల్ట్+2..! నిర్మాణం స్టిల్ట్ +4..! -కూల్చివేతలు సరే..!

# దుండిగల్ సర్కిల్ సిఎంసి పర్యవేక్షణ ఏది..?



**దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఆధ్వర్యంలో శనివారం స్లాబ్‌లకు రంధ్రాలు..**

**కూల్చివేతలు చేపట్టినా..! మళ్ళీ నిర్మించు కోవడం మామూలేగా..? ప్రశ్నల వెల్లువ..!**

**అక్రమ భవన నిర్మాణం ఎక్కడ, అన్న స్పష్టత లేని పత్రికా ప్రకటన విడుదల..**

లిపర్మిషన్ ఒకరకం.. నిర్మాణం మరోరకంగా స్టిల్ట్ ప్లస్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని.. స్టిల్ట్ ప్లస్ 4 అంతస్తుల నిర్మాణం, జరిగేంత వరకు టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణ లేదా..? మల్లంపేట్ చైన్‌మెన్ ఏం చేస్తున్నారు..? నిర్మాణం దశలవారీగా జరుగుతుంటే అక్రమ అంతస్తులు పూర్తయ్యే వరకు గుర్తించలేదా..? గచ్చిబౌలి ఘటనతో అప్రమత్తమైన సిఎంసి కమిషనర్ చర్యలకు ఆదేశాలు.. సెల్లార్లు, అదనపు అంతస్తులు.. సెట్‌బ్యాక్ ఆక్రమణల ఉల్లంఘనలు నిర్మాణ దశలోనే ఎందుకు అడ్డుకోవడం లేదు..? ఏ తరహా నిబంధనలు ఉల్లంఘించినా..! చర్యలు అంటే స్లాబ్‌లకు రంధ్రాలేనా..? ఇవికూడా గతంలో అక్రమ కట్టడాల వలె మళ్ళీ నిర్మిస్తారా..? ఇప్పటికే దుండిగల్ సర్కిల్‌లో ఓ ప్రత్యేక సాంప్రదాయం కొనసాగుతుందని తెలిసిందే..! కూల్చినవి మళ్లీ కట్టుకునే సంస్కృతిని అక్రమార్కులు అలవాటు చేసిందే సంబంధిత అధికారులేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. అందుకు కళ్ళుముందు సాక్ష్యంగా ఉన్నాయని, గతంలో కూల్చిన నిర్మాణాలు తిరిగి వెలుస్తుంటేనే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అధికారులపై ఆరోపణ గుప్పుమంటున్నాయి.. తాజా కూల్చివేతలు మళ్ళీ నిర్మాణం చేపట్టరని గ్యారంటీ..? కమిషనర్ ఆదేశాలుంటేనే చర్యలా..? సర్కిల్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఎందుకు ఉండకూడదు..?అన్న ప్రశ్నలే ప్రధానంగా తలెత్తుతున్నాయి..


సిఎంసి బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 5:




మల్లంపేట్‌లో స్లాబ్‌లకు రంధ్రాలు చేస్తున్న దుండిగల్ సిఎంసి..

దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్న తీరు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.. గచ్చిబౌలి ఏడంతస్తుల బిల్డింగ్ కుప్పకూలిన ఘటనతోనే, సిఎంసి వ్యాప్తంగా కూల్చివేతల ప్రక్రియ ప్రారంభించారని స్పష్టమవుతుంది.. తాజాగా మల్లంపేట్ సర్వే నంబర్ 173లో స్టిల్ట్ ం2కు అనుమతి ఉండగా అదనంగా రెండు అంతస్తులు నిర్మించడంతో వాటిని అధికారులు కూల్చివేసినట్లు, దుండిగల్ సర్కిల్ అధికారుల పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ టౌన్‌ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్‌ల వ్యవస్థ పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.. ఏ నిర్మాణం ఒక్కరోజులోనే అదనపు అంతస్తులకు చేరదు. పునాదుల నుంచి పిల్లర్ల వరకు, స్లాబ్‌ల నుంచి పై అంతస్తుల వరకు నిర్మాణం అనేక దశల్లో సాగుతుంది. మరి అనుమతులకు మించి నిర్మాణం జరుగుతున్నంతకాలం టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, చైన్‌మెన్ పర్యవేక్షణ ఎక్కడ ఉంది..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. అధికారుల కళ్లుకప్పి నిర్మాణాలు జరుగుతున్నాయా..? లేక క్షేత్రస్థాయి పర్యవేక్షణలో లోపాలున్నాయా..? అనే సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి..

స్లాబ్‌లు గ్యాస్ కట్టర్‌లతో కూల్చుతున్న సిబ్బంది..




## సెల్లార్లు..! అదనపు అంతస్తులు..! సెట్‌బ్యాక్‌ల ఆక్రమణలు..!

దుండిగల్ సర్కిల్‌లో అక్రమ సెల్లార్లు, అనుమతులకు మించి అదనపు అంతస్తులు, సెట్‌బ్యాక్ ప్రాంతాల ఆక్రమణలపై తరచూ ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, నిర్మాణం పూర్తయ్యే వరకు ఎందుకు వేచి చూడాల్సి వస్తోంది..? అన్నది ప్రధాన ప్రశ్నగా మారింది. నిబంధనల ఉల్లంఘన ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవాల్సిన అధికారులు.. నిర్మాణం పూర్తయ్యాక చర్యలకు వెళ్ళడంలో ఆంతర్యం..? అదికాడా గచ్చిబౌలి ఘటన లేకపోతే.. కమిషనర్ ఆదేశాలు ఇవ్వకపోతే.. ఈ మాత్రం మొక్కుబడి చర్యలు ఉండవేమో..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి..

## స్లాబ్‌లకు రంధ్రాలు చేస్తే..! అంతస్తులు కూల్చినట్టేనా..?

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నామనే పేరుతో స్లాబ్‌లకు రంధ్రాలు చేయడం లేదా కొంత భాగం కూల్చివేయడం మాత్రమే పరిష్కారమా..? పూర్తిస్థాయి అక్రమ నిర్మాణాన్ని తొలగించి, తిరిగి నిర్మించకుండా పర్యవేక్షించే వ్యవస్థ ఎక్కడ..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. ఈ అక్రమ కట్టడాల వెనుక సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా..? లేక చేతివాటమా..? అన్న ప్రశ్నలు లేవనెత్తుతోంది..

## కమిషనర్ ఆదేశాలుంటేనే చర్యలా..?

తాజా కూల్చివేతల నేపథ్యంలో పైస్థాయి అధికారుల ఆదేశాలు వచ్చినప్పుడే చర్యలు వేగవంతమవుతున్నాయా..? అనే ప్రశ్నకు నిజమేనని సమాధానం వస్తుందని ఆరోపిస్తున్నారు.. అక్రమ కట్టడాల వ్యవహారం పత్రికల్లో వచ్చినా చర్యలు తీసుకోకుండా, వదిలేసినవి వందలాది ప్రమాదకర అక్రమ నిర్మాణాలు సాక్ష్యంగా ఉన్నాయి.. సర్కిల్ స్థాయిలోనే నిరంతర పర్యవేక్షణ, ముందస్తు చర్యలు ఉంటే నిర్మాణాలు అనుమతులకు మించి వెళ్లే పరిస్థితి ఎందుకు వస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.. అక్రమ నిర్మాణం పూర్తయ్యాక కూల్చడం కంటే.. నిర్మాణం ప్రారంభంలోనే గుర్తించి అడ్డుకోవడం మున్సిపల్ యంత్రాంగం బాధ్యత కాదా..?పర్మిషన్ ఒకటి తీసుకుని నిర్మాణం మరొకటి నిర్మిస్తుంటే స్థానిక చైన్‌మెన్ ఏం చేస్తున్నాడు..ఇ అక్రమ నిర్మాణాలకు ఎవరు బాధ్యత వహించాలి..? కూల్చివేతల అనంతరం పునర్నిర్మాణం చేపట్టిన వాటిపై ఇప్పటికీ చర్యల్లేవు ఎందుకు..? ఇలా దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై వరుస ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేవలం అరకొర కూల్చివేతలతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

బ్రేకర్‌తో స్లాబ్‌లు కొడుతున్న దుండిగల్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్ సిబ్బంది..




## కూల్చివేసినా..! మళ్లీ నిర్మాణాలు..? అనేక నిదర్శనాలు..!

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో భవనం కుప్పకూలిన ఘటన తర్వాత అనధికార నిర్మాణాలపై కూల్చివేతలు వేగం పుంజుకున్నా..! అసలు సమస్య ఇక్కడే ఉందని పలువురు అంటున్నారు.. కూల్చిన తర్వాత అదే స్థలంలో మళ్లీ నిర్మాణం జరగకుండా అధికారులు ఏ చర్యలు తీసుకుంటున్నారు..? అన్న ప్రశ్నకు సమాధానం ఉందా..? దుండిగల్ సర్కిల్ పరిధిలో గతంలో కూల్చివేసినట్లు చెప్పబడిన కొన్ని నిర్మాణాలు తిరిగి నిర్మాణం పూర్తి చేసి వాడుకకు సిద్దంగా ఉన్నాయి.. మరి అధికారుల చర్యలు మయ్యాయి..? అక్రమ నిర్మాణంలో మార్పు ఏది..? అన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, తాజాగా కూల్చివేసిన నిర్మాణాలు కూడా భవిష్యత్తులో తిరిగి నిర్మించబడవని అధికారులు హామీ ఇవ్వగలరా..? అన్న ప్రశ్న చర్చనీయాంశంగా మారింది..

# ఏఐటీయూసీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** సెప్టెంబర్ 6 నుండి 8 వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియూసి మండల అధ్యక్షులు ధూపాటి జనార్ధన్ అన్నారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో శనివారం రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికులు కేంద్రంలో మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పోరాడాలని పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే రాష్ట్ర మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,భుక్యా హరినాయక్,వీరన్న, రాంబాబు,బిక్షం తదితరులు ఉన్నారు.

# గురువుల సేవలకు ఘన నివాళి.. రోగులకు పండ్ల పంపిణీ


ప్రభుత్వ సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీవీవీ ప్రతినిధులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న రోగులకు మానవతా దృక్పథంతో శుక్రవారం అరటి పండ్లు, బత్తాయిలు, యాపిల్స్, దానిమ్మ పండ్లను అందజేశారు.టీవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రం నాగేశ్వరరావు పండ్లను వితరణగా అందించారు. డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, టీవీవీ ప్రతినిధుల చేతుల మీదుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిన గురువుల సేవలను ఎవరూ మరువలేరని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. టీచర్స్ డే సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రతి సంవత్సరం టీచర్ డే సందర్భంగా సేవాభావంతో ముందుకు వచ్చి పండ్లను వితరణ చేస్తున్నవిశ్రాంత ఉపాధ్యాయులు వజ్రం నాగేశ్వరరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వి. స్వాతి, ఎం. మెర్సి, వినీల, రజని, ఎక్స్‌రే విభాగం సిబ్బంది అశోక్, దేవరాజ్, నరసయ్యతో పాటు టీవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ, ఎడ్ల రాజేందర్, పిడమర్తి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ చీఫ్ బరిలోకి దిగుతారా ?!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ పట్టభద్రుల నియోజకవర్గం, వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీల పదవీకాలం వచ్చే 2027 మార్చితో ముగియనుంది. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్, సురభి వాణీదేవిలు అక్కడి నుండి తిరిగి పోటీ చేసే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీజేపీ తరపున ఎవరు పోటీ చేస్తారు అన్న చర్చ జోరుగా సాగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు బరిలోకి దిగక తప్పదా అన్న చర్చ జరుగుతోంది.2015లో హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఎన్. రామచందర్ రావు బీఆర్ఎస్ అభ్యర్థి దేవీప్రసాదరావుపై 13,318 ఓట్లతో విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో ఆయన 53,881 ఓట్లు సాధించాడు. దేవీ ప్రసాద్ రావుకు 40,563 ఓట్లు వచ్చాయి.2021 నుండి అదే సిట్టింగ్ స్థానం నుండి పోటీ చేసిన ఎన్. రామచందర్ రావు బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు కూతురు సురభి వాణీదేవి చేతిలో 11,703 ఓట్ల తేడాతో ఓడిపోయారు. గత అనుభవం నేపథ్యంలో ఈ సారి ఈ స్థానం నుండి ఎన్. రామచందర్ రావునే బరిలోకి దించడం సముచితం అని బీజేపీ భావిస్తుంది.2023 శాసనసభ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ సీట్లు బీజేపీ గెలిచింది. 2025లో ఉత్తర్ తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల సీట్లలో గెలిచిన బీజేపీ కరీంనగర్ కార్పోరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పట్టభద్రులలో బీజేపీకి మద్దతు పెరిగిందని భావిస్తున్నారు. బీజేపీ అధ్యక్షుడు మాత్రమే కాకుండా, మాజీ ఎమ్మెల్సీ కావడంతో ఆయనను బరిలోకి దింపితే పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని భావిస్తున్నారు.2028లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యం అంటున్న బీజేపీకి వచ్చే మార్చిలో జరిగే రెండు పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు కీలకం అని చెప్పాలి. ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీ, గత పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 56 శాసనసభ నియోజకవర్గాల్లో ప్రభావం చూపింది. అది తాత్కాలికం కాదు బీజేపీ బలానికి సూచిక అని నిరూపించాలంటే బీజేపీకి ఇక్కడ గెలుపు ముఖ్యం. అధిష్ఠానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం అని ఎన్. రామచందర్ రావు చెబుతున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వం...

### మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్ పెన్ పవర్:**
రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని మాజీమంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిన మోసాలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన లో భాగంగా ద్మారావు నగర్ లో ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల భారీ ర్యాలీ లో అయన పాల్గోన్నారు.పద్మారావు నగర్ లోని ఎస్వీ కాలేజీ వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో వివిధ కాలేజీలకు చెందిన విద్యార్థులు పాల్గోన్నారు. తలసాని మాట్ఆడుతూ పీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నది. జిఓ 97 తీసుకొచ్చి పాలిటెక్నిక్ విద్యార్థులను రోడ్లపైకి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. పాలిటెక్నిక్ కాలేజీలకు చెందిన ఆస్తుల కోసం ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ప్రజలను మోసం చేసి ప్రజా పాలన అందించామని సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారు. పరిపాలన చేతగాక, పాలనను గాలికొదిలేశారని అన్నారు.కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ లు కట్ చేస్తుండు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టేదే లేదు. మీ ప్రభుత్వం పోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గార్లలో అవగాహన సదస్సు నిర్వహించాలి: డీఎస్పీని కోరిన కాంగ్రెస్ నాయకులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** యువత గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలు, ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మహబూబాబాద్ జిల్లా డీఎస్పీ తిరుపతిరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గార్ల మండలంలోని వివిధ గ్రామాల్లో యువత, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని డీఎస్పీని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు అలవాట్ల బారిన పడకుండా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మీ అమూల్యమైన సందేశంతో యువతలో చైతన్యం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.
మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలోనే మాదక ద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చిన్న బంజార సర్పంచ్ బానోత్ మోతిలాల్ నాయక్, మహబూబాబాద్ జిల్లా యూత్ నాయకుడు షేక్ యాకూబ్ పాషా, పుల్లూరు మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా బాబులాల్ నాయక్, కోలా రిత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


డిఎస్పి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**గార్ల, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** గార్ల మండల కేంద్రంలోని స్థానిక నిర్మలా హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ జెన్సి మాట్లాడుతూవిద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంతోపాటు వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తూ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సందడి నెలకొంది. విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి, గురువుల పట్ల తమకున్న గౌరవాభిమానాలను చాటుకున్నారు ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జెన్సీ, కరస్పాండెంట్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ అన్సిలెన్, ఉపాధ్యాయులు సెలైన్, కోచ్ థెరీసా, నాగమల, శిరోమణి, రమణ, సరిత, సురేందర్, ప్రవీణ్, రవి, శ్రీను, శివ, శేఖర్, బాలస్వామి, జోబీ, , కరుణ, సినీ, ఆరోన్, నజీయ, సౌందర్య, కావ్య, ప్రీతి, కళ్యాణి, నేహా, నందిని వాణి , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**ఖమ్మం, పెన్ పవర్, సెప్టెంబర్ 5:** యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు ,యువకులకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పెద్ద తండా నుండి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నిరుద్యోగ యువతకు రూ.4000 వేల నిరుద్యోగ భృతి తక్షణమే అమలు చేయాలని , విద్యార్థుల చదువులకు ఎటువంటి ఆటంకం లేకుండా వారి భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,జాబ్ క్యాలెండర్ విడుదల చేసి వెంటనే ఉద్యోగ నియామకాల చేపట్టాలని డిమాండ్ చేశారు.
అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఇంకొక మాట అనేది రాజకీయాల్లో ఉండకూడదని,ఇచ్చిన మాటను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో నేలకొండపల్లి,కూసుమంచి,తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు,ఉస్మానియా విద్యార్థి విభాగం నాయకులు,స్థానిక యువత, బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

# ద్వారంపూడిపై ప్రభుత్వం దృష్టి

**కాకినాడ, సెప్టెంబర్ 5, పెన్ పవర్:**
కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలతో నాటి విపక్ష పార్టీలపై విరుచుకుపడిన ద్వారంపూడి చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. ఇటీవల పలు కేసుల్లో వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ లు అవుతున్నారు. తర్వాత వంతు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిదేనన్న ప్రచారం ఊపందుకుంది. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో స్థానికంగా ఉన్న జనసేన కార్యకర్తలపై కూడా దాడులు చేయించారన్న ఆరోపణలున్నాయి. అలాగే అనేక భూ వివాదాలు, రేషన్ బియ్యం తరలింపు వంటి ఆరోపణలను ద్వారంపూడి ఎదుర్కొన్నారు. వాటిన్నంటిపై ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణలకు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలలోపే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై చర్యలు తీసుకునే అవకాశాలున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరగుతుంది. ద్వారంపూడిపై విచారణలు, కేసులను ప్రభుత్వం వేగవంతం చేసింది.ద్వారంపూడిపై

కూటమి ప్రభుత్వ చర్యలు ప్రారంభించింది.కాకినాడ పోర్టు భూముల కుంభకోణం, బియ్యం స్మగ్లింగ్ వంటి వ్యవహారాలపై ఆయనపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమయినట్లు తెలిసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఆయనపై తదుపరి చర్యలు ఉంటాయనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. వరసగా విచారణలు ఒక్కొక్కటిగా పూర్తి కావస్తుండటం ద్వారంపూడిపై క్రిమినల్ చర్యలకు సిఫార్సులు చేస్తుండటంతో నెక్స్ట్ టార్గెట్ ఆయనేనన్న టాక్ మాత్రం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తుంది. కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల కుంభకోణం వివాదంలో చిక్కుకుని క్రిమినల్ విచారణను ఎదుర్కొంటున్నారు.టీడీఆర్ బాండ్ల వివాదం మరియు విజిలెన్స్ సిఫార్సులు చేసింది. కాకినాడలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్లాంటు కోసం 23 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, కేవలం 4.66 ఎకరాలను మాత్రమే

నకిలీ నోటిఫికేషన్‌తో అత్యవసరంగా సేకరించారన్న ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ఒక నిర్దిష్ట భూ యజమానికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపణలు వచ్చాయి.ఈ భూమి ముళ్లపొదలతో, వినియోగానికి పనికిరాని లోతట్టు ప్రాంతంలో ఉన్నప్పటికీ టీడీఆర్ బాండ్లు జారీ చేశారనే విమర్శలున్నాయి.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. తనపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ద్వారంపూడి వర్గీయులు ఆరోపిస్తున్నారు.

# జనాల్లోకి జై కొట్టు నినాదం




**విజయవాడ, సెప్టెంబర్ 5, పెన్ పవర్:**
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యువ ఓటర్లపై కన్నేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు.. రానున్న ఏ ఎన్నికల్లోనైనా యువత ఓటర్లను ఆకట్టుకోవాలన్న లక్ష్యంగా జనసేన పనిని ప్రారంభించింది. ఇందులో భాగంగా జనసేన యువజన విభాగాన్ని ఆర్భాటంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు నాడు ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా జెన్ జీ ఫీవర్ అన్ని రాజకీయ పార్టీలను పట్టిపీడిస్తుంది. అందులో భాగంగా జనసేన కూడా యువత ఓట్ల కోసం వేట ప్రారంభించింది. పవన్ కళ్యాణ్ పై గత రెండేళ్ల నుంచి ఎలాంటి అవినీతి ముద్ర పడలేదు. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను సజావుగా, సమర్థవంతంగా చేస్తున్నారన్న ప్రశంసలను కూడా అందుకుంటున్నారు. అవినీతి మరక అంటకుండా ఉన్న తనకు అండగా నిలబడాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. యువత అండగా నిలిస్తే విజయం నల్లేరు మీద నడకేనని భావిస్తున్నారు.ఇలాగే తన వైఖరిని కొనసాగిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నూ జనసేనకు కూటమిలో పొత్తులో భాగంగా అత్యధిక స్థానాలను పొందవచ్చు. యువ నేతలకు పోటీకి అవకాశమిస్తే ప్రజల నుంచి కూడా ఆదరణ లభించే ఛాన్స్ ఉంది. కేవలం కాపు సామాజికవర్గానికి చెందిన ఓటర్ల పైనే ఆధార పడకుండా యువ ఓటర్లను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేయనున్నారు. పవన్ కళ్యాణ్ కేరళ నుంచి తిరిగి వచ్చిన వెంటనే యువతతో ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఒకవైపు పార్టీ బలాన్ని పెంచుకోవడం, ఓటు బ్యాంకు పెంచుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితే అసెంబ్లీ ఎన్నికల నాటికి మరింతగా ఎదిగే అవకాశాలు ఉంటాయని జనసేన పార్టీ నాయకత్వం కూడా అంచనా వేస్తుంది. యువత, మహిళ ఓటర్లను ఆకట్టుకోగలిగితే ఇక తనపై సామాజికవర్గం ముద్ర పడకపోయినా పెద్దగా ఉండదని

పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. జైకొట్టు నినాదంతో... జనసేన పార్టీ యువతను, ముఖ్యంగా 'జెన్–జీ' ని ఆకట్టుకోవడానికి ప్రత్యేక వ్యూహాలతో ముందుకు వెళ్తోంది.'జై కొట్టు' యువజన విభాగంపవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా పిఠాపురంలో జనసేన తొలిసారిగా ప్రత్యేక యువజన విభాగాన్ని ఆవిష్కరించింది.'చేయెత్తి జైకొట్టు తెలుగోడా' స్ఫూర్తితో ఈ విభాగానికి 'జై కొట్టు' అని పేరు పెట్టారు.జెన్–జీ యువతను రాజకీయాల్లోకి, సామాజిక కార్యక్రమాల్లోకి భాగస్వామ్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం. నేటి తరానికి తగినట్లుగా ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేస్తూ పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సంభాషణలు సాగించనున్నారు.సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యువత అయితే మరింత పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలుగుతారన్న నమ్మకంతో ఉన్నారు. మొత్తం మీద జనసేన ఇప్పుడు జెన్ జీ ఆకట్టుకునేందుకు అవసరమైన వ్యూహంతో పవన్ కల్యాణ్ ముందుకు వెళుతున్నారు. మరి పవన్ జెన్ జీ వ్యూహం ఎంత మేరకు ఫలిస్తుందన్నది చూడాలి.

# సుదీర్ఘ పాదయాత్రకు జగన్



**కడప, సెప్టెంబర్ 5, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్ర అనేది కేవలం ఒక ప్రచార సాధనమే కాదు.. అధికార పీఠాన్ని దక్కించుకునే ఒక పొలిటికల్ మాస్టర్ స్ట్రోక్. తండ్రి వైఎస్సార్ అడుగుజాడల్లో నడిచి 2017లో సుదీర్ఘ పాదయాత్ర ద్వారా 2019లో ప్రభంజనం సృష్టించిన వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఇప్పుడు మరొకసారి అదే అస్త్రాన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని 2027 జూలై 8 నుంచి లేదా ఆ తర్వాతి నెలల్లో 2029 ఎన్నికలే లక్ష్యంగా సుదీర్ఘ పాదయాత్రను ప్రారంభించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్ల తర్వాత పూర్తిస్థాయిలో రోడ్డెక్కి, ఎన్నికల దాకా ప్రజల్లోనే ఉండటం ద్వారా ప్రజా మూడ్‌ను తమ వైపు తిప్పుకోవచ్చని వైసీపీ బలంగా నమ్ముతోంది.వైసీపీ అంచనాల ప్రకారం.. ప్రభుత్వ పదవీకాలం చివరి దశకు వచ్చేసరికి కూటమి ప్రభుత్వంపై సహజంగానే కొంత అసంతృప్తి లేదా వ్యతిరేకత మొదలవుతుంది. ఆ సమయానికే సరిగ్గా క్షేత్రస్థాయిలోకి వెళ్లి, ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలను ఎండగడుతూ, సంక్షేమ పథకాల కొరతను ఎత్తిచూపితే ప్రజల మూడ్ వేగంగా మారుతుందనేది జగన్ వ్యూహం. గతంలో కూడా 2017 నవంబర్ నుంచి 2019 ఎన్నికల వరకు సుమారు 14 నెలల పాటు నిరంతరం ప్రజల్లో ఉండటం వల్లనే 151 సీట్ల భారీ విజయం సాధ్యమైందని, అదే సెంటిమెంట్‌ను, రాజకీయ వ్యూహాన్ని మళ్లీ పునరావృతం చేయాలని భావిస్తున్నారు.అయితే, 2017 నాటి పరిస్థితులకు, ప్రస్తుత 2027–28 నాటి రాజకీయ పరిస్థితులకు భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉందని చాలా మంది చెబుతున్నారు. 2017లో జగన్ ఒక నవ నాయకుడిగా , అవకాశం ఇవ్వాల్సిన కొత్త ఆశాకిరణంగా ప్రజల్లోకి వెళ్లారు. కానీ ఇప్పుడు ఆయన 5 ఏళ్ల పాలనా అనుభవాన్ని, ప్రజా తీర్పును చూసి ప్రతిపక్షంలో కూర్చున్న నాయకుడు. గతంలో తను ఇచ్చిన హామీలు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి లేదా వివాదాలపై కూటమి ప్రభుత్వం ఆయనను క్షేత్రస్థాయిలోనే డిఫెన్స్‌లో పడేసే ప్రమాదం ఉంది. అప్పట్లో అలా చేశారు.. ఇప్పుడు ఇలా అడుగుతున్నారు అనే ప్రశ్నలు ఆయనకు పెద్ద సవాలుగా మారవచ్చు.మరోవైపు, అధికారంలో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి సైతం జగన్ యాత్రను తేలికగా తీసుకునే ప్రసక్తే లేదు. నాడు చంద్రబాబు ఒంటరిగా ఉంటే, నేడు పవన్‌కల్యాణ్ తోడ్పాటు, కేంద్రంలోని బీజేపీ అండదండలు కూటమికి బలంగా ఉన్నాయి. జగన్ పాదయాత్ర ప్రారంభించేనాటికే కౌంటర్ వ్యూహాలతో, ముఖ్యంగా సూపర్‌సిక్స్ హామీల అమలు, క్షేత్రస్థాయి సంక్షేమ ఫలాలను వేగవంతం చేయడం ద్వారా జగన్ పాదయాత్ర మైలేజ్‌ను తగ్గించడానికి కూటమి నాయకత్వం ప్రయత్నిస్తుంది. పైగా, జగన్ పాదయాత్ర వెళ్లే మార్గాల్లో ఎదురయ్యే ప్రజా నిలదీతలను తిప్పికొట్టడం వైసీపీ కేడర్‌కు పరీక్షగా మారనుంది. దీనికితోడు వైసీపీలో ఉన్న ప్రధాన లోపం ద్వితీయ శ్రేణి నాయకత్వం వికేంద్రీకరణ . ఒకప్పుడు జగన్ వెనక నడిచిన సీనియర్ నేతలలో కొందరు నిశ్శబ్దంగా ఉండటం, మరికొందరు పార్టీ వీడటం వల్ల క్షేత్రస్థాయి యంత్రాంగం బలహీనపడింది. కేవలం జగన్ ఇమేజ్ మీదనే మళ్లీ గెలవడం కష్టమని, బలమైన నియోజకవర్గ స్థాయి నేతలు లేకపోతే పాదయాత్ర తెచ్చిపెట్టే ఉత్సాహం ఓట్లుగా మారడం కష్టమనే అభిప్రాయం ఉంది. కేడర్‌లో మళ్లీ జోష్ నింపడం, నైరాశ్యంలో ఉన్న నేతలకు భరోసా ఇవ్వడం జగన్ ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రతీసారి పాదయాత్ర ఒకే రకమైన ఫలితాన్ని ఇస్తుందనుకోవడం పొరపాటే. ప్రతిపక్ష నేతగా ప్రజల వద్దకు వెళ్లినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపే స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను, విశ్వసనీయతను చూపించగలిగితేనే పాదయాత్ర సక్సెస్ అవుతుంది. పాత ఫార్ములానే నమ్ముకోకుండా, సరికొత్త హామీలతో, పొరపాట్లను సరిదిద్దుకుంటూ జగన్ ప్రజల్లోకి వెళితేనే ఈ పాదయాత్ర 2.0 వైసీపీని మళ్లీ రేసులోకి తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయి

# బెజవాడ మేయర్ రేసులో వంగవీటి రాధా

**విజయవాడ, సెప్టెంబర్ 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు గుండెకాయ వంటి విజయవాడ నగరంలో ఊహించని రాజకీయ పరిణామాలు ఊపందుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే వెలువడే సూచనలు కనిపిస్తుండటంతో అధికార, ప్రతిపక్ష శిబిరాల్లో కదలిక మొదలైంది. ఈ తరుణంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి వంగవీటి మోహన రంగా తనయుడు, సీనియర్ నేత వంగవీటి రాధాకృష్ణకు ప్రత్యేక పిలుపు రావడం బెజవాడ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. సీఎం చంద్రబాబుతో రాధా త్వరలోనే భేటీ కానున్నారన్న వార్త విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమీకరణాలను పూర్తిగా మార్చేలా కనిపిస్తోంది.రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లకు ఈసారి కౌన్సిలర్లు కాకుండా, ప్రజలే నేరుగా ఓటు వేసి మేయర్లను ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి ని ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. విజయవాడ నగర కార్పొరేషన్ భౌగోళికంగా తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. అంటే, ప్రత్యక్ష పద్ధతిలో మేయర్‌గా పోటీ చేయడమంటే దాదాపు మూడు అసెంబ్లీ స్థానాల విస్తీర్ణంలో, లక్షలాది మంది ఓటర్లను నేరుగా ఎదుర్కోవాల్సి రావడం. ఇంతటి విస్తృతమైన పరిధిలో కేవలం పార్టీ గుర్తు మాత్రమే సరిపోదని, నగరం మొత్తాన్ని ప్రభావితం చేయగల బలమైన ప్రజాదరణ, మాస్ ఇమేజ్ ఉన్న నాయకుడిని బరిలోకి దించితేనే విజయం నల్లేరుపై నడక అవుతుందని టీడీపీ అగ్రనాయకత్వం ఒక నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.విజయవాడ నగర సామాజిక, రాజకీయ ముఖచిత్రంలో వంగవీటి కుటుంబానికి తరగని అభిమాన గణం ఉంది. రంగా పేరు వింటే నేటికీ బెజవాడలో ఒక ప్రత్యేకమైన ఉద్వేగం కనిపిస్తుంది. కాపు సామాజిక వర్గంతో పాటు ఇతర దిగువ, మధ్యతరగతి ప్రజల్లోనూ, యువతలోనూ రాధాకు మంచి ఆదరణ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించినప్పటికీ, అప్పట్లో సీట్ల సర్దుబాటు వల్ల రాధాకు ప్రత్యక్షంగా టికెట్ లభించలేదు. ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఆయన ఎలాంటి పదవినీ ఆశించలేదు. ఇప్పుడు స్వయంగా మూడు నియోజకవర్గాల సమానమైన మేయర్ పీఠానికి ఆయనను బరిలో దింపడం ద్వారా ఆయన స్థాయిని తగ్గించకుండానే సరైన గౌరవం ఇచ్చినట్లవుతుందని కూటమి పెద్దలు భావిస్తున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరగబోయే కీలక భేటీలో ప్రధానంగా మేయర్ అభ్యర్థిత్వం గురించే చర్చించనున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యక్షంగా మేయర్ రేసులో నిలబడేందుకు రాధా సిద్ధంగా ఉన్నారా లేదా ఆయన ఆలోచనలు ఎలా ఉన్నాయన్నది చంద్రబాబు నేరుగా తెలుసుకోనున్నారు. ఒకవేళ రాధా నేరుగా పోటీకి విముఖత చూపితే, ఆయన కుటుంబానికి చెందిన వారిని బరిలోకి దింపి, రాధాకు త్వరలోనే ఎమ్మెల్సీ లేదా ప్రభుత్వంలో సముచిత కార్పొరేషన్ పదవి ఇచ్చే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై కూడా చర్చ జరుగుతోందని టాక్. ఒకవేళ చంద్రబాబు ప్రతిపాదనకు రాధా గ్రీన్ సిగ్నల్ ఇస్తే పోటీ ఖాయమని అనుకోవచ్చు

# గోదావరి కాలుష్యం...
# యాక్షన్ కి పవన్ రెడీ !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ కూటమిలో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కీలక స్థానంలో ఉన్నారు. అంతే కాదు ఆయన చేతిలో అయిదు ముఖ్య శాఖలు ఉన్నాయి. వాటిలో పర్యావరణం కాలుష్య నియంత్రణ శాఖలు కూడా ఉన్నాయి. దాంతో పవన్ ఈ శాఖల మీద ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. గతంలో ఈ శాఖలకు మంత్రులు ఉన్నా ఇంతలా వీటి గురించి చర్చించుకునేందుకు వీలు అయితే లేదనే అంటున్నారు. కానీ పవన్ కి పర్యావరణం మీద ప్రేమ ఉంది, కాలుష్యాన్ని వీలైనంతగా నియంత్రించాలని పట్టుదల ఉంది. అందుకే ఈ శాఖలు తరచూ వార్తలలోకి వస్తున్నయి. ఇక ప్రత్యేకించి ఈ శాఖల మంత్రిగా పవన్ జిల్లాలలో పర్యటిస్తూ ఎక్కడ ఉల్లంఘనలు జరిగాయో స్వయంగా తనిఖీలు చేసి మరీ ఆయా సంస్థలకు హెచ్చరికలు జారీ చేస్తూ వస్తున్నారు. ఈ మధ్యనే ఆయన రాజమండ్రీలో పర్యటించి మరీ ఆంధ్రా పేపర్ మిల్స్ వల్లనే గోదావరి నదిలో కాలుష్యం అధికం అయింది అన్నది గుర్తించారు. అయితే మొదటి తప్పుగా సంస్థకు హెచ్చరించి పరిష్కార మార్గాలని సూచించినా సంస్థ నుంచి స్పందన రాలేదని అంటున్నారు. దాంతో పవన్ ఇపుడు ఈ సంస్థ మీద చర్యలకు దిగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లుగా చెబుతున్నారు.

**సగం కాలుష్యం వాటా :**
రాజమండ్రీ నగరంలో రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ్య వ్యర్థాలు విడుదల అవుతూంటే అందులో సగానికి సగం 35 మిలియన్ లీటర్లు ఆంధ్రా పేపర్ మిల్స్ నుంచే వస్తున్నాయని కాలుష్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతే కాదు 2016 తరువాత కాతేరు గ్రామ పంచాయతీకి అలాగే రాజమండ్రి కార్పోరేషన్ కి ఒక్క పైసా కూడా పన్ను ఈ సంస్థ చెల్లించలేదని కూడా గుర్తించింది అంటున్నారు. అలా స్థానిక సంస్థలకు 21.34 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని అధికారుల వద్ద లెక్క ఉంది. పన్నులు చెల్లించాలని నోటీసులు ఇచ్చిన ప్రతీ సారీ కోర్టుని ఆశ్రయిస్తూ కాలయాపన చేస్తున్నారు అని కూడా కాలుష్య మంత్రిత్వ శాఖ చెబుతోంది.

**నీటిలో ఆక్సిజన్ తగ్గింది :**
సదరు సంస్థ నుంచి గోదావరిలోకి నేరుగా కలుస్తున్న ద్రవ వ్యర్థాల కారణంగా నీటిలో కాలుష్యం పేరుకుని పోయి ఆక్సిజన్ శాతం గణనీయంగా తగ్గిపోయింది అని కూడా నివేదికలు వెల్లడిస్తున్నాయి. దాంతో జల చరాలు నదిలో మనుగడకు ఇబ్బందికరంగా ఈ పరిస్థితులు మారుతున్నాయని అంటున్నారు. ఇక దుర్గంధంతో పాటు గోదావరి నీటిలో నాణ్యతా ప్రమాణాలు పడిపోయి నగర ప్రజల ఆరోగ్యం జీవన ప్రమాణాల మీద అధికంగా ప్రభావం చూపిస్తోంది అని నివేదిక వెల్లడిస్తోంది.

**తక్షణం సమన్లు జారీ :**
ఈ పరిస్థితుల్లో మూడు నెలల క్రితం క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టి హెచ్చరించినా సదరు సంస్థలో మార్పు లేదని అధికారులు పలు మార్లు సూచనలు చేసినా పాటించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారని అంటున్నారు. ఇక ఉపేక్షించేది లేదని తక్షణం ఆ సంస్థకు సమన్లు జారీ చేసి చర్యలకు ఉపక్రమించాలని పవన్ సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అంటున్నారు. ఇక న్యాయపరంగా కూడా ప్రభుత్వం నుంచి అడ్వకేట్ జనరల్ అదనపు అడ్వకేట్ జనరల్ స్టాండింగ్ కౌన్సిల్ కి ఈ కాలుష్య ఉల్లంఘన కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

**మద్దతు ఇవ్వాలి :**
ఇక వచ్చే ఏడాది 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి నదిని పవిత్రంగా కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పౌర సమాజంతో పాటు పర్యావరణవేత్తల నుంచి మద్దతు ఇవ్వాలని పవన్ కోరడం విశేషం. ప్రజా ప్రయోజనాలతో పాటు పర్యావరణ హితానికి అత్యధిక ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం ఇస్తుందని పవన్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని కూడా తేల్చి చెప్పారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## అమెరికా 'సూపర్' యుద్ధనౌకకు తుప్పు.. అసలు నిజం చూస్తే షాకవ్వాల్సిందే



సాధారణంగా అమెరికా అత్యంత శక్తివంతమైన విమాన వాహక యుద్ధనౌక అంటే ఆకాశాన్నంటే పరిమాణం.. మెరిసిపోయే లోహం, అత్యాధునిక ఆయుధ సంపత్తే మనకు గుర్తుకొస్తాయి. కానీ తాజాగా 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్' నౌకకు సంబంధించిన ఫొటోలు నెట్టింట ప్రత్యక్షమవ్వడంతో నెటిజన్లు తీవ్ర ఆశ్చర్యానికి గురవుతున్నారు. నీటి మట్టానికి సమీపంలో నౌక అడుగు భాగమంతా భారీగా తుప్పు పట్టి రంగు ఊడిపోయి కనిపించడమే దీనికి కారణం. ప్రపంచంలోనే మహా శక్తివంతమైన నావికా దళానికి చెందిన నౌక ఇలా తయారవ్వడం ఏంటి? దీనికి వెనుక ఉన్న అసలు కారణమేంటి? అనే అంశంపై ఇప్పుడు తీవ్ర చర్చ నడుస్తోంది.

**286 రోజుల సుదీర్ఘ సముద్ర ప్రయాణం**

సుమారు 1,100 అడుగుల పొడవు ఉండే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ గతేడాది నవంబర్‌లో అమెరికాలోని శాన్ డియాగో పోర్టు నుంచి బయలుదేరింది. కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ సహా పలు సున్నితమైన ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తూ ఏకంగా 286 రోజుల పాటు నిరంతరాయంగా సముద్రంలోనే గడిపింది. ఇటీవల ఈ నౌక థాయ్‌లాండ్‌లోని లామ్ చబాంగ్ ఓడరేవుకు చేరుకున్న సమయంలో తీసిన చిత్రాలు బయటకు వచ్చాయి. సముద్రపు ఉప్పు నీటి తీవ్రత, నిరంతరం వీచే తేమతో కూడిన గాలుల వల్ల నౌకల పైపొరల పెయింట్ దెబ్బతినడం చాలా సహజమైన ప్రక్రియ అని రక్షణ రంగానికి చెందిన నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**నిర్వహణ ఎందుకు ఆలస్యమైంది?**

యుద్ధనౌకలు నిరంతర పెట్రోలింగ్ లేదా మిషన్‌లో ఉన్నప్పుడు, సిబ్బంది నౌక బయటి భాగాన్ని శుభ్రం చేయడం గానీ తుప్పును తొలగించి రంగులు వేయడం గానీ సాధ్యపడదు. మాజీ యూఎస్ నేవీ కెప్టెన్ కార్ల్ తెలిపిన వివరాల ప్రకారం ఏదేని నౌక 60 రోజులకు పైగా సముద్రంలో ఉంటే నీటి మట్టం వద్ద తుప్పు పట్టడం సర్వసాధారణం. నౌకను తిరిగి పాత రూపునకు తీసుకురావాలంటే నావికా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలతో నీటి మట్టం దిగువకు దిగాలి. ఉపరితలాన్ని క్లీన్ చేసి, ఉన్న తుప్పును పూర్తిగా తొలగించాలి. మొదట తుప్పు నిరోధక ప్రైమర్ పూయాలి. ఆ తర్వాతే ప్రతిష్టాత్మకమైన నేవల్ గ్రే పెయింట్‌ను వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం 30 రోజుల సమయం పడుతుంది. థాయ్‌లాండ్ పోర్టులో ఈ నౌక నిలిచివున్న కొద్ది రోజుల్లోనే కొంతమేర శుభ్రత, మరమ్మతు పనులు ప్రారంభించనున్నారు.

**పోరాట సామర్థ్యంపై ప్రభావం చూపుతుందా?**

బయటకు చూసేందుకు తుప్పుపట్టి ఉన్నంత మాత్రాన నౌక సామర్థ్యం లేదా పోరాట సజ్జత దెబ్బతిన్నట్లు కాదని నిపుణులు పునరుద్ఘాటించారు. ఇది కేవలం బాహ్య ఉపరితలానికి సంబంధించిన సాధారణ నిర్వహణ అంశం మాత్రమే. 286 రోజుల అత్యంత కఠినమైన సముద్ర ప్రయాణం తర్వాత నౌక నిర్వహణతో పాటు సిబ్బందికి కూడా ఈ థాయ్‌లాండ్ పర్యటన మంచి విశ్రాంతిని, ఉపశమనాన్ని ఇస్తుందని నేవీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## అమెరికాలో ఆరిపోతున్న 'తెలుగు' దీపాలు: వరుస ప్రమాదాలు.. మిగులుస్తున్న గుండెకోత!




కంటికి రెప్పలా పెంచుకున్న పిల్లలు ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో గొప్పగా స్థిరపడాలని ఏ తల్లిదండ్రులైనా కోరుకుంటారు. దండలు వేసి, దిష్టి తీసి, ఆశలతో విమానం ఎక్కించిన ఆ బిడ్డలే... రేపో మాపో సొంత ఊరికి వస్తారనుకుంటే, పెను ప్రమాదాల రూపంలో శవపేటికల్లో తిరిగివస్తుంటే ఆ కడపుకోత వర్ణనాతీతం.. ఇటీవలి కాలంలో అగ్రరాజ్యం అమెరికాలో తెలుగువారిపై శోకఛాయలు అలుముకుంటున్నాయి. వారం గడవకముందే ఏదో ఒక మూల ప్రమాదం జరగడం, వికసించాల్సిన తెలుగు జీవితాలు అర్ధాంతరంగా తునిగిపోవడం నిత్యకృత్యంగా మారింది. అసలు అమెరికాలో తెలుగువారికి ఏంటీ శాపం? వరుసగా ఆరిపోతున్న ఈ 'తెలుగు' దీపాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు?

ఉన్నత విద్య అభ్యసించి.. మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవాలనే లక్ష్యంతో అగ్రరాజ్యం అమెరికా వెళ్లిన ఒక తెలుగు యువకుడి జీవితం రోడ్డు ప్రమాదం రూపంలో అనూహ్యంగా ముగిసిపోయింది. అమెరికాలోని అర్కాన్సాస్ రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాకు చెందిన నిస్సార్ అనే యువకుడు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ సమాచారం అందుకోవడంతో అనంతపురంలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగా.. అమెరికాలోని తెలుగు కమ్యూనిటీలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

అర్కాన్సాస్ రాష్ట్రంలోని లిటిల్ రాక్ ప్రాంతంలో ఈ కారు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన తీరు.. దానికి దారితీసిన పరిస్థితులపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైందా లేక మరొక వాహనం ఢీకొట్టిందా అనే కోణంలో అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక విచారణ అనంతరం వెలువడనున్నాయి.

**విద్యాభ్యాసం.. కమ్యూనిటీతో అనుబంధం**

నిస్సార్ ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి ఓహియోలోని ప్రసిద్ధ 'కెంట్ స్టేట్ యూనివర్సిటీ' నుంచి తన డిగ్రీని పూర్తి చేశారు. చదువులో రాణించడమే కాకుండా అక్కడి భారతీయ, తెలుగు సంఘాల కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. ఎల్లప్పుడూ నవ్వుతూ అందరితో ఆప్యాయంగా మెలిగే నిస్సార్ ఆకస్మిక మరణాన్ని ఆయన స్నేహితులు, తోటి విద్యార్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. సహాయపడే గుణం ఉన్న మంచి మిత్రుడిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భౌతికకాయం స్వదేశానికి తరలింపు**

ప్రమాద వార్త తెలియగానే అమెరికాలోని తెలుగు సంఘాలు తానా, ఆటా వంటి సంస్థల ప్రతినిధులు, స్థానిక భారతీయ మిత్రులు తక్షణమే స్పందించారు. నిస్సార్ భౌతికకాయానికి స్థానిక ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం ప్రక్రియ.. చట్టపరమైన అనుమతులు.. క్లియరెన్సులు పూర్తి చేసే పనిలో ఉన్నారు. వీలైనంత త్వరగా ఆయన మృతదేహాన్ని స్వస్థలమైన అనంతపురానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగవంతం చేశారు.

**ప్రవాస భారతీయుల్లో పెరుగుతున్న ఆందోళన**

గత కొన్ని నెలలుగా విదేశాల్లో ముఖ్యంగా అమెరికాలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో పలువురు తెలుగు విద్యార్థులు.. ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతుండటం ప్రవాస భారతీయులను తీవ్రంగా కలచివేస్తోంది. కంటికి రెప్పలా పెంచి పెద్ద చేసిన పిల్లలు విదేశాల్లో ఉన్నట్టుండి ప్రమాదాల బారిన పడి దేహాలుగా తిరిగి వస్తుండటంతో స్వదేశంలోని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిస్సార్ మృతితో అనంతపురంలోని ఆయన నివాస ప్రాంతంలో శోకసంద్రం అలుముకుంది.

## ట్రంప్ తాత.. నీ ఫిట్టింగ్ కు ఇక 'హెచ్1బీ' ఉద్యోగం ఇస్తే ఒట్టు



ఒకప్పుడు హెచ్1బీ వీసా అంటే భారతీయ ఐటీ నిపుణుల డ్రీమ్ పక్కింటి ఆంటీకి గర్వకారణం, సంబంధాల మార్కెట్‌లో తిరుగులేని ప్రాజెక్ట్. కానీ డోనాల్డ్ తాతయ్య దెబ్బకి ఇప్పుడు ఆ పరిస్థితి రివర్స్ అయ్యేలా ఉంది. కొత్తగా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్ ) పెట్టిన ప్రతిపాదనలు చూస్తుంటే, ఒక విదేశీ ఉద్యోగిని అమెరికా తెచ్చుకోవడానికి కంపెనీలు తమ ఆస్తులు అమ్మేసుకోవాల్సి వచ్చేలా ఉంది.

పాత ప్రతిపాదనలు.. కొత్త పన్నులు అన్నీ కలిపితే ఒక్కో హెచ్1బీ ఉద్యోగిపై అయ్యే ఖర్చు అక్షరాలా వి2,03,265 మిలియన్ డాలర్లు.. అంటే మన రూపాయిల్లో సుమారు రూ.1.7 కోట్లకు పైగా. బాస్‌లు గనక నిజంగా ఈ అమౌంట్ చెల్లించి ఉద్యోగిని అమెరికా తీసుకెళ్లాలి అనుకుంటే విమానం టికెట్‌తో పాటు ఆ ఉద్యోగికి కిరీటం కూడా తొడిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

**ట్రంప్ తాత లాజిక్.. 'అమెరికా ఫస్ట్... పర్స్ ఖాళీ నెక్స్ట్'**

"విదేశీ ఉద్యోగులు వద్దు.. స్థానిక అమెరికన్లకే ఉద్యోగాలు ఇవ్వండి" అని చెప్పడానికి ట్రంప్ ఎంచుకున్న మార్గం నిజంగా జోహార్లు అర్పించాల్సింది. కంపెనీల నెత్తి మీద రూ.1.7 కోట్ల ఫీజు భారం పెడితే ఇక ఏ కంపెనీ అయినా విదేశీయుల వైపు చూస్తుందా? అమెజాన్, గూగుల్, యాపిల్ వంటి దిగ్గజాలు 'మా దగ్గర డాలర్ల వర్షం కురుస్తోందిలే' అని భరించొచ్చేమో గానీ చిన్న చిన్న స్టార్టప్‌లు, ఆసుపత్రులు, యూనివర్సిటీల పరిస్థితి ఏంటి? "మీరు పైథాన్ వచ్చా? జావా వచ్చా?" అని అడిగే బదులు "మీ మీద రూ.1.7 కోట్లు తగలేసేంత రేంజ్ మీకు ఉందా?" అని అడిగినా ఆశ్చర్యం లేదు. ఈ దెబ్బకి ఇప్పటికే అప్లికేషన్లు 87 శాతం పడిపోయాయట. మొదటి ఐదు నెలల్లో కేవలం 85 మందే దరఖాస్తు చేసుకున్నారంటే.. ట్రంప్ ప్లాన్ ఎంత 'సక్సెస్' అయిందో అర్థం చేసుకోవచ్చు!

**మన దేశీ నిపుణుల పరిస్థితి ఏంటి?**

ఇన్నాళ్లూ విదేశీ కలలతో రాత్రంతా కోడింగ్ చేసిన భారతీయ కుర్రాళ్లకు ఇప్పుడు కొత్త సందేహం మొదలైంది. రూ.1.7 కోట్లు పెట్టి మనల్ని తీసుకెళ్లే బదులు.. ఆ డబ్బేదో బెంగళూరులోనే పెట్టి మనతో వర్క్ ఫ్రమ్ హోమ్ చేయించుకోవడం కంపెనీలకు చౌక కదా.. పైగా ఆ మొత్తంతో హైదరాబాద్ లేదా బెంగళూరులో ప్రశాంతంగా విల్లా కొనుక్కుని రాజులా బతికేయొచ్చు.

ఈ ప్రతిపాదనలు, కోర్టు కేసులు, డీహెచ్ఎస్ వి8.8 బిలియన్ల వసూళ్ల టార్గెట్లు ఎటు తేలుతాయో సెప్టెంబర్ 24 పబ్లిక్ కామెంట్ల గడువు ముగిశాకే తెలుస్తుంది.

ఏది ఏమైనా "అమెరికా వెళ్లడం ఎంత కష్టమో.. అక్కడికి పంపించడం అంతకంటే ఖరీదు" అని ట్రంప్ తాత నిరూపిస్తున్నారు.

## 'ఆరు' స్థానాల్లో అభ్యర్థులు ఎవరు ?



తెలంగాణలో త్వరలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. గవర్నర్ కోటాలో ఉన్న నాలుగు శాసనమండలి స్థానాలు, పట్టభద్రుల కోటాలో ఉన్న రెండు స్థానాలు వరంగల్-నల్గొండ- ఖమ్మం మరియు మహబూబ్ నగర్- హైదరాబాద్- రంగారెడ్డి స్థానాలు ఖాళీ కానున్నాయి. ఈ నేపథ్యంలో అధికసంఖ్యలో ఆశావహులు పోటీ పడుతున్నారు. నవంబరు 14తో గోరటి వెంకన్న, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్యల పదవీ కాలం ముగియనుంది. డిసెంబర్ 13తో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పదవీకాలం ముగుస్తుంది. అటు పట్టభద్రుల స్థానంలో సురభి వాణీదేవి, చింతపండు నవీన్ ఆలియాస్ తీన్మార్ మల్లన్న ల పదవీ కాలం ముగుస్తుంది. దీంతో అటు గవర్నర్ కోటా, ఇటు పట్టభద్రుల స్థానాల నుండి అవకాశం కోసం పోటీ నెలకొంది. వరంగల్-నల్గొండ- ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుండి అవకాశం కోసం కాంగ్రెస్ నుండి గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు పీవీ శ్రీనివాస్, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, స్టేషన్ ఘనపూర్ నుండి పోటీ చేసిన ఇందిర తదితరులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ తరపున తీన్మార్ మల్లన్న మీద పోటీ చేసి ఓడిపోయిన ఏనుగుల రాకేష్ రెడ్డి మరోసారి పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయన వివిధ కార్యక్రమాలతో మూడు జిల్లాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇదే స్థానం నుంచి దివ్యాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు.

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, సామ రామ్మోహన్ రెడ్డి, టీ శాట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శాప్ మాజీ చైర్మన్ శివసేనారెడ్డిలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావులు పోటీ పడుతుండగా, బీఆర్ఎస్ బలమైన అభ్యర్థిని అన్వేషిస్తుంది.

గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న నాలుగు స్థానాల్లో అవకాశం కోసం కాంగ్రెస్ నుండి ముమ్మరంగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ నాలుగు స్థానాలు కాంగ్రెస్ పార్టీకే దక్కనున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మరోసారి అవకాశం దక్కుతుందన్న ఆశతో ఉన్నాడు. ఇక కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సతీష్, సమాచార శాఖ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి తదితరులు ఆశిస్తున్నారు. మరి అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

## అమెరికా కల.. విజయం వెనుక దాగిన వివక్షల ముళ్లబాట!



స్వేచ్ఛ, అవకాశాలు, కలల సాకారానికి కేరాఫ్ అడ్రస్ అమెరికా. ఎక్కడో ఏడు సముద్రాల అవతల ఉన్న ఆ దేశానికి ఒక సంచిలో పుస్తకాలు, గుండె నిండా ఆశలతో వెళ్లిన భారతీయ విద్యార్థులు, యువకులు ఈనాడు ఆ దేశ రూపురేఖలనే మార్చే స్థాయికి ఎదిగారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సీఈఓ పీఠాల నుంచి వైట్ హౌస్ కీలక పదవుల వరకు సత్తా చాటుతున్నారు. వైద్యం, టెక్నాలజీ, రాజకీయం.. ఏ రంగం చూసినా భారతీయుల సంతకం స్పష్టంగా కనిపిస్తోంది. కానీ ఈ అపూర్వ విజయగాథ వెనుక ఇప్పుడు ఒక ఆందోళనకరమైన నీడ కమ్ముకుంటోంది. త్యాగాలు చేసి సాధించిన ఆ ఎదుగుదలే ఈనాడు వారిపైకి ద్వేషపు బాణాలు విసిరేలా చేస్తోంది.ఒకప్పుడు ఆదరించిన నేలపైనే ఇప్పుడు 'మీ దేశానికి తిరిగి వెళ్లండి' అనే కఠిన స్వరాలు వినిపిస్తున్నాయి. వివేక్ రామస్వామి, కమలా హారిస్, జొరాన్ మామ్దానీ వంటి వారు రాజకీయ శిఖరాలను తాకుతున్నా ఉషా వాన్స్ వంటి ప్రముఖులు కీలక స్థానాల్లో నిలుస్తున్నా.. వారందరినీ ఒకే చోట కట్టిపడేస్తున్నది వారి "జాతి గుర్తింపు". సైబర్ ప్రపంచంలో వేధింపులు, ఆన్‌లైన్ హేట్ ట్రోలింగ్ ద్వారా వారి ప్రాతినిధ్యాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్రలు పెరిగిపోతున్నాయి. పార్టీలు, భావజాలాలకు అతీతంగా కేవలం 'భారతీయ మూలాలు' ఉన్నందుకే లక్ష్యంగా మారుతుండటం అత్యంత విషాదకరం.స్వంత ఊరును..కన్నవారిని వదిలి దశాబ్దాల పాటు కష్టపడి పన్నులు చెల్లిస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన భారతీయుల శ్రమను.. నేడు "ఉద్యోగాలను లాక్కుంటున్నారనే" ముద్రతో చిన్నచూపు చూస్తున్నారు. హెచ్1బీ వీసాలు, స్థానిక ఉద్యోగాల చుట్టూ తిరిగే రాజకీయ సంకుచితత్వం మెల్లగా జాత్యహంకారంగా రూపాంతరం చెందుతోంది. ఆన్‌లైన్ నివేదికల్లో నమోదు కాని ఆవేదనలు, మీమ్స్ రూపంలో వస్తున్న అవమానాలు ఎందరో భారతీయ కుటుంబాలను మానసిక భయందోళనలకు గురిచేస్తున్నాయి.

ఇది కేవలం కొందరిపై జరుగుతున్న దాడి కాదు. వలసదారుల శ్రమపై నిర్మితమైన అమెరికా మూలాలకే ఒక సవాలు. అమెరికాను తమ స్వంత ఇల్లుగా భావించి ప్రాణమర్పించేంతగా ప్రేమించిన భారతీయులకు ఈనాడు పరాయితనం అనుభవంలోకి రావడం గుండెలను పిండేసే నిజం. "అమెరికాలో భారతీయులు ఎంతవరకు ఎదిగారు?" అనే ప్రశ్నకు జవాబు దొరికింది కానీ "ఆ ఎదుగుదలను అక్కడి సమాజం ఎంతవరకు మనస్ఫూర్తిగా అంగీకరిస్తోంది?" అనే ప్రశ్నే ఇప్పుడు ప్రతి ఒక్కరినీ తొలిచేస్తోంది. అడ్డంకులను దాటి గెలిచిన భారతీయులు.. ఈ ద్వేషపు గోడలను కూడా అధిగమిస్తారనే నమ్మకం ఉన్నప్పటికీ.. ఈ ప్రయాణంలో తగిలే గాయాలు మాత్రం మానని మచ్చలుగా మిగిలిపోతున్నాయి.

## అమెరికాను కుదిపేసిన లిండ్సే క్లాన్సీ కేసులో ఒక్క జడ్జితో ఊహించని ట్విస్ట్

అమెరికా వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మసాచుసెట్స్ తల్లుల హత్య కేసు మరో కీలక మలుపు తిరిగింది. 12 మంది సభ్యులతో కూడిన జ్యూరీ ఏడు రోజుల పాటు, దాదాపు 38 గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించినప్పటికీ ఒక ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. జ్యూరీ సభ్యుల మధ్య స్పష్టమైన నిర్ణయం కుదరకపోవడంతో న్యాయమూర్తి ఈ విచారణను 'మిస్ట్రయల్'గా ప్రకటిస్తూ తీర్పు లేకుండానే కేసును తాత్కాలికంగా ముగించారు.జనవరి 2023లో మసాచుసెట్స్‌లోని దుక్స్‌బరీలో జరిగిన ఈ ఘటన అప్పట్లో అమెరికా సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. 32 ఏళ్ల లిండ్సే క్లాన్సీ తన ముగ్గురు చిన్న పిల్లలైన కోరా, డాసన్, ఎనిమిది నెలల పసికందు కాలని గొంతు నులిమి దారుణంగా హత్య చేసింది. ఆ తర్వాత ఆమె ఇంటి రెండవ అంతస్తు కిటికీ నుండి దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడి నడుము క్రింది భాగం పక్షవాతానికి గురైంది. పిల్లల మరణాలకు తానే కారణమని క్లాన్సీ అంగీకరించినప్పటికీ ఈ విచారణ అంతటా ఆమె మానసిక స్థితే ప్రధాన చర్చనీయాంశంగా మారింది.ఈ విచారణ సమయంలో డిఫెన్స్, ప్రాసిక్యూషన్ వాదనలు తీవ్ర ఉత్కంఠను రేకెత్తించాయి. క్లాన్సీ తరఫు న్యాయవాదులు ఆమె తీవ్రమైన ప్రసవానంతర మానసిక రుగ్మత లేదా 'పోస్ట్‌పార్టమ్ సైకోసిస్'తో బాధపడుతోందని కోర్టుకు తెలిపారు. ఆ మానసిక పరిస్థితి కారణంగానే ఆమె తన స్మారకం తప్పి ఈ దారుణానికి ఒడిగట్టిందని.. ఆ సమయంలో మంచీచెడుల విచక్షణ లేకపోవడం వల్ల చట్టపరంగా ఆ పిచ్చి తత్వమే కారణమని డిఫెన్స్ వాదించింది. అయితే ప్రాసిక్యూటర్లు ఈ వాదనను పూర్తిగా ఖండించారు. క్లాన్సీకి తాను ఏం చేస్తున్నానో స్పష్టంగా తెలుసని.. భర్త బయటకు వెళ్లే సమయాన్ని చూసి పథకం ప్రకారమే ఉద్దేశపూర్వకంగా పిల్లలను హత్య చేసిందని వారు ఆరోపించారు. మానసిక పరిస్థితిని నెపంగా చూపి చట్టపరమైన శిక్ష నుండి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

అమెరికన్ క్రిమినల్ న్యాయ వ్యవస్థ ప్రకారం జ్యూరీ ఇచ్చే తీర్పు వంద శాతం ఏకగ్రీవంగా ఉండాలి. 12 మంది జ్యూరీ సభ్యులలో 11 మంది ఒకే నిర్ణయానికి వచ్చినప్పటికీ ఒక జ్యూరర్ మాత్రం తీవ్ర భిన్నాభిప్రాయంతో నిలిచారు.. ఎంత సమయం ఇచ్చినా ఆ ఒక్క సభ్యుడు తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో ఏకగ్రీవ తీర్పు సాధ్యం కాక కేసు మిస్ట్రయల్‌గా ముగిసింది. అయితే మిస్ట్రయల్ అంటే నిందితురాలు నిర్దోషిగా విడుదలైనట్లు కాదు. ప్రాసిక్యూషన్ ముందు మళ్లీ కొత్త జ్యూరీతో విచారణ ప్రారంభించడం లేదా ప్లీ డీల్ వంటి ఇతర చట్టపరమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కేసు తదుపరి పరిణామాలపై స్పష్టత నిచ్చేందుకు సెప్టెంబర్ 29న స్టేటస్ హియరింగ్ జరగనుంది. అప్పటివరకు తుది న్యాయం కోసం ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.

## మంచు ముంపు ముప్పు!

హిమాలయాలు భారత ఉపఖండానికి సహజ రక్షణ కవచమే కాదు.. కోట్లాది ప్రజల జీవనానికి ఆధారమైన నదులకు జన్మస్థానం. కానీ ఇప్పుడు అదే హిమాలయాలు తీవ్రమైన హెచ్చరిక చేస్తున్నాయి. మంచు కరుగుతోంది.. హిమనదులు వెనక్కి జరుగుతున్నాయి. వాటిస్థానంలో కొత్త సరస్సులు కనిపిస్తున్నాయి. ఉన్న సరస్సులు విస్తరిస్తున్నాయి. ఈ భౌగోళిక మార్పు.. దిగువ ప్రాంత ప్రజల భద్రతకు ప్రమాద సంకేతం! సిక్కిం ప్రభుత్వం తాజాగా గుర్తించిన 40 అధిక ప్రమాదకర హిమ సరస్సులే ఇందుకు నిదర్శనం. వాటిలో 16 అత్యంత ప్రమాదకరమైన కేటగిరీ-ఎలో ఉండటం ఆందోళనకరం. హిమనదుల కరుగుదలతో హిమ సరస్సుల్లో నీటి నిల్వ పెరిగి, సహజ అడ్డుకట్టలు బలహీనపడితే ఒక్కసారిగా సరస్సు తెగిపోవచ్చు. భూకంపం, అధిక నీటి నిల్వ, మంచు లేదా రాళ్ల భారీ పతనం వంటి కారణాలూ ఈ విపత్తుకు ట్రిగ్గర్ కావచ్చు. ఒక్కసారిగా దిగువకు దూకే నీరు.. గ్రామాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర మౌలిక వసతులను తుడిచిపెట్టేస్తుందన్నది ఆగస్టు 26న నేపాల్-టిబెట్ సరిహద్దు సమీపంలోని భారీ ఆకస్మిక వరదతూ మరోసారి ప్రపంచం దృష్టికి తెచ్చింది. అది నేరుగా హిమ ఉత్పాతతం (గ్లోఫ్) కాకున్నా.. హిమాలయాల్లో మంచు, నీరు, భౌగోళిక నిర్మాణాల్లో వస్తున్న మార్పులు ఎంతటి ఆకస్మిక విపత్తులకు దారితీయగలవో గుర్తు చేసింది. 2023 అక్టోబరులో సిక్కింలో సంభవించిన గ్లోఫ్‌లో కనీసం 60మంది ప్రాణాలు కోల్పోయారు. మంగన్, గ్యాంగ్‌టక్, పాక్యాంగ్, నామ్చి జిల్లాల్లో భారీ నష్టం సంభవించింది. చుంగ్తాంగ్ డ్యామ్ ధ్వంసమైంది. అంటే ముప్పు కేవలం ప్రకృతికే పరిమితం కాదు.. మనిషి నిర్మించిన మౌలిక వసతులకూ, ఆర్థిక వ్యవస్థకూ విస్తరిస్తోంది. హిమనదుల కరుగుదలను వెంటనే ఆపడం సాధ్యం కాకున్నా.. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి నష్టాన్ని నివారించడం సాధ్యమే. అందుకే సిక్కింలో గుర్తించిన ఈ 40 సరస్సులను ఒక రాష్ట్ర సమస్యగా కాకుండా.. మొత్తం హిమాలయ ప్రాంతానికి మోగుతున్న అప్రమత్తత గంటలుగా చూడాలి.

ఈ నేపథ్యంలో సిక్కిం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రాధాన్యమైనవి. రిమోట్ సెన్సింగ్, ఉపగ్రహ చిత్రాల ద్వారా హిమ సరస్సుల్లో వస్తున్న మార్పులను పర్యవేక్షించడం, నీటి మట్టం-ప్రవాహాన్ని కొలవడం, జియోఫిజికల్ సర్వేలు, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ, డిఫరెన్షియల్ జీపీఎస్, బాతిమెట్రీ, వరద నమూనాలు, ప్రమాద అంచనాలు వంటి శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించడం.. విపత్తును ముందుగానే అంచనావేసే విధానానికి మారాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఫిబ్రవరి 2025లో సిక్కిం సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖను గ్లోఫ్ ప్రమాద అంచనా, నివారణ అధ్యయనాలకు నోడల్ శాఖగా నియమించడం సరైన అడుగు. దేశంలోనే తొలి ప్రత్యేక గ్లోఫ్ రిస్క్ మిటిగేషన్ ప్రోటోకాల్‌ను రూపొందించే ప్రయత్నం మరింత ముఖ్యమైనది. ప్రతి సరస్సుకు ఒకే పరిష్కారం పనిచేయదన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించింది. అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన షాకో చో సరస్సుకు సంబంధించిన డీపీఆర్‌ను జాతీయ విపత్తు నిర్వహణ సంస్థకు సమర్పించారు. ముకుతాంగ్ సమీపంలోని లొనాక్ కాంప్లెక్స్‌లో డోల్మా సాంపా వద్ద వరద నిల్వ నిర్మాణానికి కేంద్ర జల సంఘం, సిక్కిం ప్రభుత్వం కలిసి డీపీఆర్ సిద్ధం చేస్తున్నాయి. గురుడోంగ్‌మార్ కాంప్లెక్స్‌లో సరస్సు అవుట్‌లెట్ వద్ద మోరైన్ ప్లగ్ గోడ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. అయితే శాస్త్రవేత్తలు ప్రమాదాన్ని గుర్తించినా.. ఉపగ్రహాలు మార్పులను చూపించినా.. ఆ సమాచారం ప్రమాదంలో ఉన్న ప్రజలకు సమయానికి చేరకపోతే మొత్తం వ్యవస్థ అసంపూర్ణమే. అందుకే మీడియా అవగాహన కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యం కీలకం. గ్లోఫ్‌వంటి సంక్లిష్టమైన శాస్త్రీయ అంశాలను ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించడం, పుకార్లకు తావులేకుండా ధృవీకరించిన సమాచారాన్ని అందించడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలపై అవగాహన కల్పించడం అత్యవసరం. కొండ ప్రాంతాల్లోని గ్రామాలకు సురక్షిత ప్రాంతాలు, అత్యవసర తరలింపు మార్గాలు, హెచ్చరిక సంకేతాలు, స్థానిక వాలంటీర్ వ్యవస్థలుండాలి. పాఠశాలలు, స్థానిక సంస్థలు, పోలీసులు, విపత్తు నిర్వహణ సంస్థలు, మీడియా.. ఒకే సమాచార వ్యవస్థలో భాగస్వాములు కావాలి. ఎందుకంటే గ్లోఫ్‌కు స్పందించడానికి మనకు లభించే సమయం గంటలు కాకపోవచ్చు.. కొన్ని సందర్భాల్లో నిమిషాలే కావచ్చు!

అయితే ఈ సమస్యను సిక్కిం లేదా నేపాల్‌కు పరిమితమైన స్థానిక విపత్తుగా చూడటం ప్రమాదకరం. హిమాలయ పర్యావరణ వ్యవస్థలో మార్పులు దేశంలోని నదీ వ్యవస్థలు, నీటి భద్రత, జలవిద్యుదుత్పత్తి, వ్యవసాయం, పర్యాటకం, కోట్లాది ప్రజల జీవనంపై ప్రభావం చూపగలవు. హిమనదులు కరుగుతున్నప్పుడు ఒకవైపు తాత్కాలికంగా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండగా.. దీర్ఘకాలంలో హిమనదుల పరిమాణం తగ్గితే నదుల సహజ నీటి నిల్వ సామర్థ్యం కూడా ప్రభావితమవుతుంది. మరోవైపు హిమ సరస్సుల విస్తరణ ఆకస్మిక వరదల ప్రమాదాన్ని పెంచుతోంది. అంటే భవిష్యత్తులో ఒకేసారి అధిక నీరు, నీటి కొరత అనే రెండు విరుద్ధ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశముంది. అందుకే హిమాలయాలపై విడివిడిగా కాకుండా సమగ్ర దృష్టి అవసరం. భారత్, నేపాల్, భూటాన్‌వంటి హిమాలయ దేశాల మధ్య శాస్త్రీయ సమాచార భాగస్వామ్యం, ఉపగ్రహ పరిశీలన, రియల్‌టైమ్ మానిటరింగ్, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు మరింత బలోపేతం కావాలి. హిమ సరస్సులపై జాతీయ స్థాయి డిజిటల్ రిజిస్టర్, ప్రమాద మ్యాపింగ్, అత్యవసర తరలింపు ప్రణాళికలు రూపొందించాలి. కొత్త రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పట్టణాలను నిర్మించే ముందు గ్లోఫ్ ప్రమాదాన్నీ ప్రాథమిక ప్రమాణంగా పరిగణించాలి. అభివృద్ధి అవసరమే.. కానీ హిమాలయాల భౌగోళిక పరిమితులను పట్టించుకోని అభివృద్ధి చివరకు విపత్తుగా మారొచ్చు. వాతావరణ మార్పు గురించి ప్రపంచస్థాయిలో చర్చిస్తున్న సమయంలో.. దాని ప్రత్యక్ష ప్రభావం హిమాలయాల్లో కనిపిస్తుండటం మనకు హెచ్చరిక. విపత్తు సంభవించిన తర్వాత నష్టపరిహారం ఇవ్వడం కంటే.. అది సంభవించే అవకాశాన్ని ముందుగానే గుర్తించి పెట్టుబడి పెట్టడం తెలివైన పాలన. సిక్కింలోని 40 సరస్సులు అందిస్తున్న సందేశమిదే. హిమాలయాలు మనకు నీటిని ఇస్తున్నంతకాలం వాటిని కేవలం వనరుల నిల్వగా చూడకూడదు, సున్నితమైన జీవవ్యవస్థగా సంరక్షించాలి. శాస్త్రం హెచ్చరిస్తే విధానాలు మారాలి. ఉపగ్రహాలు ప్రమాదాన్ని ముందే చూపిస్తే ప్రభుత్వాలు ముందుగానే మేల్కొనాలి. హెచ్చరికలు వస్తే ప్రజలకు చేరాలి. లేకపోతే మంచు కరిగే శబ్దం వినిపించేలోపే.. దిగువ లోయల్లో వరద గర్జన వినిపించొచ్చు. హిమాలయాల మౌనం ఇప్పుడు మౌనం కాదు, అది భవిష్యత్తు విపత్తులకు ముందస్తు హెచ్చరిక!!

---

**పనికొచ్చే పలుకు**




## మొదలుపెడితే.. అదే తెలుస్తుంది!

పూర్తి సమాచారం తెలుసుకున్నాకే.. పని మొదలు పెడదామన్న ఆలోచన.. చాలామందిని అడుగు ముందుకు వేయకుండా ఆపుతుంది. అన్ని వివరాలు తెలిసే వరకు ఆగడం కంటే, ఉన్న అవగాహనతో పని ప్రారంభించి.. ఆ క్రమంలో నేర్చుకోవడమే అసలైన పురోగతి. ఈ ఒక్క ఆలోచనా మార్పు, జీవితంలో ఎన్నో అవకాశాలను చేజిక్కించుకోవడానికి, ఎన్నో భయాలను అధిగమించడానికి దోహదపడుతుంది. అమెరికన్ పౌర హక్కుల నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌కు విస్తృతంగా ఆపాదించే ఒక ప్రసిద్ధ మాట ఉంది: *Take the first step in faith. You don't have to see the whole staircase, just take the first step.* అంటే, విశ్వాసంతో మొదటి అడుగు వేయండి. మెట్ల మార్గం మొత్తం చూడాల్సిన అవసరం లేదు, కేవలం మొదటి మెట్టు తీసుకోండి చాలు అని. ఈ మాటల్లో ఉన్న సందేశం మాత్రం అమూల్యమైనది. చీకటిలో మెట్లు ఎక్కేటప్పుడు, వెలుతురు కేవలం తదుపరి మెట్టును మాత్రమే చూపించినా, ఆ ఒక్క మెట్టు సరిపోతుంది, పైకి చేరుకోవడానికి.

ఈ సూత్రం వెనుక ఉన్న మనస్తత్వశాస్త్రాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. మనం ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకున్నప్పుడు, మెదడు సహజంగానే భవిష్యత్తులో ఎదురయ్యే అన్ని అడ్డంకులను ముందుగానే ఊహించి, వాటికి సమాధానాలు వెతకమని ఒత్తిడి తెస్తుంది. దీన్నే మనస్తత్వశాస్త్రంలో "అనాలిసిస్ పారాలిసిస్" అంటారు. -అతిగా విశ్లేషించడం వల్ల చర్య తీసుకోలేని స్థితి. అయితే, వాస్తవానికి చాలా సమాచారం, చాలా నైపుణ్యాలు మనం పని మొదలుపెట్టిన తర్వాతే, ఆచరణలో ఎదురయ్యే సవాళ్ల ద్వారానే వస్తాయి. పుస్తకాలు చదివి ఈత నేర్చుకోలేం, నీళ్లలో దిగితేనే అసలైన నేర్చుకోవడం మొదలవుతుంది.

జీవితానికి దీన్ని అన్వయించి చూస్తే, ఎంతోమంది విజయవంతమైన వ్యక్తులు తమ ప్రయాణాన్ని అసంపూర్ణ సమాచారంతోనే మొదలుపెట్టారన్న సత్యం స్పష్టమవుతుంది. ఒక వ్యాపారవేత్త తన ఉత్పత్తిని పరిపూర్ణం చేసిన తర్వాతే మార్కెట్లోకి తీసుకురావాలని ఎదురుచూస్తే, పోటీదారులు అప్పటికే ముందంజ వేసి ఉంటారు. ఒక రచయిత తన రచనలో ప్రతి పదాన్నీ సంపూర్ణం చేసిన తర్వాతే ప్రచురించాలని ఆలోచిస్తే, ఆ పుస్తకం ఎప్పటికీ వెలుగు చూడకపోవచ్చు. వాస్తవానికి, మొదటి డ్రాఫ్ట్ ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండదు. రాస్తూ, సవరిస్తూ ఉంటేనే అది మెరుగవుతుంది.

ఈ సూత్రాన్ని నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవచ్చో పరిశీలిద్దాం. మొదటిది, "పరిపూర్ణత" కోసం ఎదురుచూడటం మానేసి, "ప్రారంభం" కోసం సిద్ధపడండి. మీకు 100 శాతం సమాచారం రావాల్సిన అవసరం లేదు, 20-30 శాతం అవగాహన సరిపోతుంది మొదటి అడుగు వేయడానికి. రెండోది, పెద్ద లక్ష్యాన్ని చిన్న చిన్న దశలుగా విభజించండి. మొత్తం మెట్ల మార్గాన్ని చూడాల్సిన అవసరం లేదు, కేవలం తదుపరి మెట్టు ఎక్కడుందో తెలిస్తే చాలు. మూడోది, తప్పులు చేయడాన్ని నేర్చుకునే ప్రక్రియలో భాగంగా చూడండి. ప్రతి తప్పు మీకు కొత్త సమాచారాన్ని ఇస్తుంది. అది ముందుగా పుస్తకాల్లో చదివి తెలుసుకోలేనిది. నాలుగోది, "సిద్ధంగా ఉన్నానా" అని అడగడం మానేసి, "మొదలుపెట్టగలనా" అని ప్రశ్నించుకోండి. ఈ చిన్న పద మార్పు మీ దృక్పథాన్నే మార్చేస్తుంది.

గుర్తుంచుకోండి - మెట్ల మార్గం మొత్తం చీకటిలో ఉన్నా, మీ కాలి దగ్గర వెలుతురుంటే అది సరిపోతుంది తదుపరి అడుగు వేయడానికి. అలా ఒక్కో అడుగూ వేస్తూ ముందుకు సాగితే, ఎప్పుడో ఒకప్పుడు మీరు పైకి చేరుకుంటారు. ఆగి ఆలోచించడం కంటే, కదులుతూ నేర్చుకోవడమే జీవితంలో నిజమైన పురోగతికి మార్గం!


---

# సీఈవో నుంచి వాటర్‌మ్యాన్ వరకూ..

**ఒకప్పుడు సాంకేతికతతో రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించిన నాయకుడు.. ఇప్పుడు నీటితో నవ్యాంధ్ర ప్రగతికి కొత్త బాటలు వేస్తున్నాడు. సీఈఓ సీఎంగా ప్రపంచాన్ని ఆకర్షించిన చంద్రబాబు.. వాటర్‌మ్యాన్‌గా కరవు నేలల దాహం తీర్చే దిశగా అడుగులేస్తున్నాడు. మూడు దశాబ్దాల క్రితం వేసిన వెలిగొండ విత్తనం నుంచి.. నేడు ప్రవహిస్తున్న పోలవరం జలధార వరకు సాగిన ప్రయాణం.. ఒక రాజకీయ పరిణామానికి ప్రతీక. అభివృద్ధి నిర్వచనం మారుతున్న వేళ.. చంద్రబాబు కొత్త ఇన్నింగ్స్‌లో నీరే కొత్త అధ్యాయంగా మారుతోంది.**

ఒక నాయకుడి రాజకీయ ప్రస్థానాన్ని పదవుల కాలంతో మాత్రమే కొలవలేం. కొందరు నాయకుల ప్రయాణం వారు పనిచేసిన కాలాన్ని దాటి.. తాము పాలించిన రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉంటుంది. నారా చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితాన్నీ ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. ఒక దశలో సమాచార సాంకేతికత, పెట్టుబడులు, పట్టణ మౌలిక వసతులు, ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడంవంటి అంశాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఆయనను 'సీఈఓ సీఎం'గా పిలిచారు. అభివృద్ధి అంటే ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, సాగునీటి కాలువలకే పరిమితం కాకుండా.. సాంకేతికత, జ్ఞానం, పెట్టుబడులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం కావాలని ఆ రోజుల్లోనే ఆయన బలంగా వాదించారు. హైదరాబాద్ అభివృద్ధి కథలో ఆయన పాత్రను ఈ నేపథ్యంలోనే చూస్తారు. ఇప్పుడు ఆయన రాజకీయ ప్రయాణం మరో మలుపులో ఉంది. ఈసారి చర్చ సాఫ్ట్‌వేర్ కంపెనీల గురించి కాదు.. కాలువల్లో ప్రవహించే జలాల గురించి. డేటా సెంటర్ల గురించి కాదు.. చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల గురించి. నగరాల అభివృద్ధి గురించి మాత్రమే కాదు.. కరవు నేలల్లో పంటల పచ్చదనం గురించి. ఇటీవల ఒకే వారంలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం, దశాబ్దాల క్రితం తాను శంకుస్థాపన చేసిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించడం ఈ మార్పుకు బలమైన సంకేతాలుగా కనిపిస్తున్నాయి. 1996లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత తొలి దశను పూర్తి చేసుకోవడం ఒక ప్రభుత్వ కార్యక్రమంకంటే పెద్ద కథ. ఒక రాజకీయ ఆలోచన ఎంత సుదీర్ఘకాలం ప్రయాణించి.. చివరకు ప్రజల జీవితాల్లోకి ప్రవేశిస్తుందో చెప్పే ఉదాహరణ.

చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో నీటి ప్రాధాన్యం ఇప్పుడే మొదలైనదేమీ కాదు. కుప్పం వంటి నీటి కొరత ఉన్న ప్రాంతంలో వ్యవసాయాన్ని మార్చేందుకు సూక్ష్మ సేద్యం, ఉద్యాన పంటలు, పాడి, పట్టువంటి అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా ప్రతి చుక్క నీటికీ విలువ కల్పించే ప్రయత్నం అప్పట్లోనే కనిపించింది. తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తి సాధించాలనే ఆలోచన.. రైతు ఆదాయాన్ని కేవలం సంప్రదాయ పంటలపై ఆధారపడకుండా విస్తరించాలనే ఆలోచనకు దారితీసింది. తర్వాత కాలంలో పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానించే ప్రయత్నం జరిగింది. అది కేవలం ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కాదు.. రాష్ట్రంలో నీటి లభ్యతను ప్రాంతాల మధ్య సమతుల్యం చేయాలనే విస్తృత ఆలోచనకు ప్రతీక. ఇప్పుడు ఆ దృష్టి మరింత విస్తరిస్తోంది. ఒకవైపు పోలవరంవంటి జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టులు.. మరోవైపు వెలిగొండ వంటి కరవు ప్రాంతాలకు జీవనాడిగా నిలిచే ప్రాజెక్టులు.. ఇంకోవైపు చెరువులు, కాలువలు, చెక్‌డ్యామ్‌లు, ఫామ్ పాండ్లు, భూగర్భ జలాల రీచార్జ్ వంటి స్థానిక జల వనరులు.. ఇవన్నీ ఒకే సమగ్ర జల వ్యూహంలో భాగం కావాల్సిన అవసరం ఉంది. 2026 ఇరిగేషన్ క్యాలెండర్‌లో 36 ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించి, సుమారు రూ.35,555 కోట్ల అంచనా వ్యయంతో వాటికి లక్ష్యాలు నిర్దేశించడం ఈ దిశలో ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. జల సంరక్షణ పనులను కూడా పెద్ద ప్రాజెక్టులకు సమాంతరంగా తీసుకెళ్లాల్సి ఉంది. ఎందుకంటే నదుల నుంచి నీటిని తెచ్చి కాలువలో వదిలేయడం ఒక దశ మాత్రమే. ఆ నీటిని పొలానికి చేర్చడం, భూమిలో నిల్వ చేయడం, వృథాను తగ్గించడం, పంట ఉత్పాదకతను పెంచడం, రైతు ఆదాయంగా మార్చడం.. మొత్తం ప్రక్రియలో భాగం కావాలి. అందుకే నీటి ప్రాజెక్టుల విజయాన్ని కాంక్రీట్ నిర్మాణాలతో కాకుండా.. నీటి చివరి వినియోగంతో కొలిచే సమయం వచ్చింది.





ఇక్కడే 'సీఈఓ సీఎంనుంచి వాటర్‌మ్యాన్' అనే పరిణామానికి అసలు అర్థం కనిపిస్తుంది. ఇది ఒక ఇమేజ్‌ను మరో ఇమేజ్‌తో భర్తీ చేయడం కాదు. రాష్ట్ర అభివృద్ధి అవసరాలు మారుతున్నకొద్దీ ఒక నాయకుడి ప్రాధాన్యాలు ఎలా మారవచ్చో చూపించే రాజకీయ ప్రయాణం. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అంటే సాంకేతికత, పెట్టుబడులు, పరిశ్రమలు, సేవారంగం అని చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ భవిష్యత్తుకు మరో మూలస్తంభం నీరు. రాష్ట్రంలోని కరవు ప్రాంతాలను స్థిరమైన సాగు ప్రాంతాలుగా మార్చడం, వ్యవసాయానికి నీటి భద్రత కల్పించడం, రైతుకు పంటల వైవిధ్యానికి అవకాశం ఇవ్వడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం.. ఇవన్నీ నీటితోనే ముడిపడి ఉన్నాయి.

అందుకే వెలిగొండ గేట్లు తెరవడం లేదా పోలవరం కాలువలో నీరు ప్రవహించడం ఒక ఫోటో ఆపర్చునిటీగా ముగియకూడదు. అది నీటి పాలనలో కొత్త సంస్కృతికి ఆరంభం కావాలి. ప్రాజెక్టు ఎప్పుడు మొదలైంది? ఎవరు శంకుస్థాపన చేశారు? ఎవరి హయాంలో ఎంత పని జరిగింది అనే రాజకీయ వాదోపవాదాల కంటే.. చివరకు ఎంత ఆయకట్టుకు నీరు చేరిందన్నదే ప్రజల దృష్టిలో నిలవాలి. నీరు వచ్చిన తర్వాత రైతు ఏ పంట వేస్తున్నాడు? అతని ఆదాయం ఎంత పెరిగింది? వలస తగ్గిందా? గ్రామంలో కొత్త ఉపాధి ఏర్పడిందా? ఆ ప్రాంతంలో పెట్టుబడులు వచ్చాయా? ఇవే అసలు ప్రశ్నలు. మూడు దశాబ్దాల క్రితం వేసిన ఒక ప్రాజెక్టు విత్తనం ఇప్పుడు నీటి ఫలితంగా మారుతున్నట్లయితే.. ఆ ఫలితాన్ని మరింత విస్తరించడం తదుపరి బాధ్యత. ఎందుకంటే రాజకీయ వారసత్వం ప్రసంగాలతో కాదు.. తరతరాల జీవితాల్లో మిగిలే మార్పుతో నిర్మితమవుతుంది. ఆ మార్పులో నీరు ఒక శాశ్వత ముద్ర వేయగలిగితే.. 'సీఈఓ సీఎం'గా నిలిచిన చంద్రబాబు ప్రస్థానంలో 'వాటర్‌మ్యాన్' అనే అధ్యాయం మరింత బలమైన అర్థాన్ని సంతరించుకుంటుంది.

**(ఇంకావుంది.. 'నీటితో కొత్త అభివృద్ధి చరిత్ర')**

---



**మీ నైపుణ్యాలు ఎవరూ దోచుకోలేని గొప్ప ఆస్తులు. మీరు ఎంతటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలిగితే.. అన్ని ఎక్కువ అవకాశాలు మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. ఏదైనా సాధించగానే నేర్చుకోవడం ఆపేయకూడదు. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ, మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకున్నప్పుడే సమాజంలో మీ విలువ ఎప్పటికీ తగ్గకుండా ఉంటుంది. నేర్చుకోవడం ఆగిపోయిన క్షణమే, మీ విలువ కూడా స్తంభించిపోతుంది. నిరంతరం ఎదగడమే, ఎప్పటికీ చెరిగిపోని మీ అసలైన ఆస్తి.**

-మహాదేవ

---

**వింతల్లో వింతలు**

## దాచినా.. దాగని నిజం!



లాస్ ఏంజెలిస్‌లోని మెరీనా డెల్ రేలో లంగరు వేసిన 150 మిలియన్ డాలర్ల సూపర్‌యాచ్, పేరు కప్పిపుచ్చినా స్థానికులు వెంటనే గుర్తుపట్టారు. 'హ్యారీ పాటర్' రచయిత్రి జేకే రౌలింగ్‌కు చెందిన 'సమ్సార' యాచ్‌ను, ఆమెపై నిరసనకారుల నుంచి తప్పించుకోవడానికే దాచినట్టు సమాచారం. 290 అడుగుల ఈ నౌకలో పూల్, సినిమా థియేటర్ ఉన్నాయి. 2023లో దీన్ని కొన్న రౌలింగ్ సంపద ఇప్పుడు 1.2 బిలియన్ డాలర్లు!

# ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో ఎంతో మేలు చేసే జీలకర్ర.. అధ్యయనంలో వెల్లడి..

కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) సమస్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనాల ప్రకారం దేశంలో సుమారు 16 నుంచి 32 శాతం మంది ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. అంటే దాదాపు 12 కోట్ల మందిపై ఈ సమస్య ప్రభావం చూపుతోంది. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులే దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆరోగ్యకరమైన ఆహారం, సహజ పద్ధతులపై ఆసక్తి పెరుగుతోంది. వాటిలో జీలకర్ర నీరు (జీరా వాటర్) కూడా ఒకటి. కొన్ని అధ్యయనాలు జీలకర్రలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో తోడ్పడతాయని సూచిస్తున్నాయి. అయితే ఇది చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి. అధ్యయనాల ప్రకారం, జీలకర్రలోని కొన్ని సహజ సమ్మేళనాలు కాలేయ ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడం, కొవ్వు జీవక్రియను సమతుల్యం చేయడం, ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో కొంత ప్రయోజనం కలిగించడంలో సహాయపడతాయి. అయితే ఇవి వైద్య చికిత్సతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించినప్పుడే మెరుగైన ఫలితాలు ఇస్తాయి.

## షుగర్ లెవల్స్ తగ్గేందుకు..

జీలకర్ర నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీలకర్రలోని పదార్థాలు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును ప్రోత్సహించడం ద్వారా కొవ్వులు, ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్ల జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. కొన్ని పరిశోధనలు జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో, శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అలాగే ఫాస్టింగ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం, బరువు తగ్గడంలో కూడా కొంత మేర ఉపయోగపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి కణాల రక్షణకు తోడ్పడతాయి. అలాగే మెటబాలిక్ సిండ్రోమ్‌కు సంబంధించిన కొన్ని సూచికలను మెరుగుపరచడంలో కూడా పాత్ర పోషిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. జీలకర్ర నీరు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. రోజుకు సుమారు 3 గ్రాముల జీలకర్రను మూడు నెలల పాటు తీసుకున్న వారిలో శరీర కొవ్వు, నడుము చుట్టుకొలత, కొలెస్ట్రాల్ స్థాయిల్లో మెరుగుదల కనిపించినట్లు కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి.

## ఉదయం తాగితే..

ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగితే అందులోని ప్రయోజనకర సమ్మేళనాలు శరీరానికి బాగా అందుతాయి. దీంతో పోషకాలు సులభంగా లభించడంతోపాటు జీవక్రియ వేగంగా ప్రారంభమవుతుంది. అలాగే పేగులు, కాలేయం మధ్య సమన్వయం మెరుగుపడటానికి కూడా ఇది తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. జీలకర్ర నీటిని తయారు చేయడం చాలా సులభం.



ఒక టీస్పూన్ జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టాలి లేదా నీటిలో మరిగించి ఉదయం గోరువెచ్చగా తాగాలి. ఇందులో చక్కెర కలపకుండా తీసుకోవడం మంచిది. చక్కెర కలిపితే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉండటంతో ఆశించిన ప్రయోజనాలు తగ్గిపోతాయి.

## ఈ సమస్యలు ఉంటే..

అయితే జీలకర్ర నీటిని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. మోతాదుకు మించి తీసుకుంటే జీర్ణ సంబంధిత అసౌకర్యాలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గర్భిణులు, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (IBS) ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలి. అలాగే ఫ్యాటీ లివర్ తీవ్ర దశల్లో ఉన్నవారికి ఇది చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని తగ్గించాలంటే సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, మద్యం పరిమితం చేయడం వంటి జీవనశైలి మార్పులు తప్పనిసరి. అలాగే శుద్ధి చేసిన చక్కెర, మైదా వంటి రిఫైన్డ్ కార్బొహైడ్రేట్ల వినియోగాన్ని తగ్గించడం కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. జీలకర్ర నీరు ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటిగా ఉపయోగపడుతుంది. అయితే ఇది ఫ్యాటీ లివర్‌ను పూర్తిగా నయం చేసే మందు కాదు. ఇప్పటికే ఫ్యాటీ లివర్ ఉన్నవారు లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు దీనిని రోజువారీ అలవాటుగా మార్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

# రాత్రిపూట భోజనం చేస్తూ టీవీ లేదా ఫోన్‌ను ఎక్కువ సేపు చూస్తున్నారా.. అయితే జాగ్రత్త..

రాత్రి భోజనం చేస్తూనే మొబైల్ ఫోన్, టీవీ లేదా ట్యాబ్లెట్ చూడటం చాలా మందికి రోజువారీ అలవాటుగా మారిపోయింది. అయితే ఈ అలవాటు జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా స్క్రీన్ల నుంచి వెలువడే బ్లూ లైట్ శరీరంలోని జీవ గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) దెబ్బతీసి, ఆహారం జీర్ణమయ్యే విధానాన్ని ప్రభావితం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. మంచి జీర్ణక్రియ కోసం భోజన సమయంలో స్క్రీన్లకు దూరంగా ఉండటం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. పరిశోధనల ప్రకారం, బ్లూ లైట్ కేవలం నిద్ర నాణ్యతను మాత్రమే కాకుండా జీవక్రియపై కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి భోజనం సమయంలో స్క్రీన్ చూస్తూ తినడం అలవాటుగా మారితే శరీరంలోని సహజ జీవ గడియారం గందరగోళానికి గురవుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు క్రమంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. శరీరంలో జీర్ణక్రియ ఒక నిర్దిష్ట జీవ గడియారం ప్రకారం సాగుతుంది. కానీ భోజనం చేస్తూనే మొబైల్ లేదా టీవీ స్క్రీన్ చూస్తే బ్లూ లైట్ పగలు-రాత్రి సంకేతాలను మెదడుకు తప్పుగా చేరవేస్తుంది. దీనివల్ల శరీరం, మెదడు సమన్వయం దెబ్బతిని జీర్ణక్రియ మందగించే అవకాశం ఉంటుంది.

## అనేక సమస్యలు వచ్చే అవకాశం..

స్క్రీన్ చూస్తూ భోజనం చేసే సమయంలో చాలామంది తినే సమయాన్ని కూడా నియంత్రించలేరు. ఇష్టమైన వీడియో లేదా సీరియల్ చూస్తూ ఉండటంతో భోజనం ఎక్కువసేపు సాగుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదించి కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బ్లూ లైట్ ప్రభావంతో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది నిద్రకు అవసరమైన ముఖ్యమైన హార్మోన్. మెలటోనిన్ తగ్గిపోవడం వల్ల నిద్రతోపాటు ఇన్సులిన్, జీవక్రియకు సంబంధించిన ఇతర హార్మోన్ల సమతుల్యత కూడా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. పేగులు, మెదడు మధ్య బలమైన సంబంధం ఉంటుంది. దీనిని గట్-బ్రెయిన్ కనెక్షన్ అంటారు. భోజనం సమయంలో స్క్రీన్‌పై దృష్టి కేంద్రీకరించడం వల్ల మెదడు ఆహారంపై పూర్తిగా దృష్టి పెట్టదు. దీంతో జీర్ణక్రియ సమర్థత తగ్గి ఆహారం సరిగా జీర్ణం కాదు. స్క్రీన్ చూస్తూ తినడం వల్ల చాలామంది తాము ఎంత ఆహారం తింటున్నారో గుర్తించలేరు. దీనిని మైండ్‌లెస్ ఈటింగ్ అంటారు. పరిశోధనల ప్రకారం ఇలా తినేవారిలో అవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, జీర్ణవ్యవస్థపై అదనపు ఒత్తిడి పడటం వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే ఆహారాన్ని సరిగా నమలకుండా మింగడం కూడా సాధారణంగా కనిపిస్తుంది.

## జీర్ణక్రియపై ప్రభావం..

మెదడు పూర్తిగా స్క్రీన్‌పై దృష్టి పెట్టినప్పుడు లాలాజలం ఉత్పత్తి తగ్గుతుంది.



దీంతో జీర్ణ ఎంజైమ్‌లు సమర్థంగా పనిచేయలేక ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ మందగిస్తుంది. అధ్యయనాల ప్రకారం బ్లూ లైట్ ప్రభావం జీవక్రియను ఆలస్యం చేయడమే కాకుండా హార్మోన్ల సహజ చక్రాన్ని కూడా దెబ్బతీస్తుంది. అలాగే భోజనం సమయంలో దృష్టి మరలడం వల్ల ఎక్కువ కేలరీలు తీసుకోవడం, జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. రాత్రి భోజనం త్వరగా చేయడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నిద్రపోయే సమయానికి కనీసం మూడు గంటల ముందు భోజనం ముగిస్తే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు శరీర జీవ గడియారం సక్రమంగా పనిచేస్తుంది. రాత్రివేళ బ్లూ లైట్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆలస్యంగా భోజనం చేయడం, స్క్రీన్ చూస్తూ తినడం వల్ల కొవ్వు నిల్వలు పెరిగే ప్రమాదం కూడా ఉంటుంది.

## డిన్నర్ అలవాట్లన మార్చాలి..

భోజనం చేసిన తర్వాత తరచూ కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్, మల విసర్జనలో అసమానతలు, రాత్రివేళ మళ్లీ ఆకలి వేయడం వంటి సమస్యలు కనిపిస్తే డిన్నర్ అలవాట్లను ఒకసారి పరిశీలించుకోవాలి. జీర్ణక్రియను మెరుగుపరచాలంటే భోజనం సమయంలో మొబైల్, టీవీ వంటి స్క్రీన్లను పూర్తిగా పక్కన పెట్టాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేయడం, ఆహారాన్ని నెమ్మదిగా బాగా నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాలు స్క్రీన్-ఫ్రీ మీల్ పాటించడం ద్వారా జీర్ణవ్యవస్థపై పడే ప్రతికూల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# నోరు, దంతాల సమస్యలు ఉన్నవారు వీటిని ఉపయోగించండి.. ఎంతో ఉపశమనం లభిస్తుంది..

మన నోటి ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి అద్దం పడుతుంది. దంతాలు బలహీనపడటం, పిప్పి దంతాలు, దంతాలపై మరకలు, దంతాల సున్నితత్వం (టూత్ సెన్సిటివిటీ) వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా చల్లని లేదా వేడి ఆహారం తిన్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా నొప్పి లేదా జలదరింపు అనిపించడం దంతాల సున్నితత్వానికి సంకేతం. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తలను పాటించడం ద్వారా ఈ సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అమ్లం (ఆసిడిటీ) ఎక్కువగా ఉండే ఆహారాలు, పానీయాలను అధికంగా తీసుకోవడం తగ్గించాలి. ఇవి దంతాలపై ఉండే ఎనామెల్‌ను క్రమంగా దెబ్బతీసి సున్నితత్వాన్ని పెంచే అవకాశం ఉంటుంది. అలాగే ఇలాంటి ఆహారం తీసుకున్న వెంటనే కాకుండా కనీసం 20 నిమిషాల తర్వాత దంతాలను తోమడం మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యలు లేదా యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారు వాటికి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులోని ఆమ్లం తరచూ నోటిలోకి రావడం వల్ల దంతాలలోని ఖనిజాలు తగ్గి, ఎనామెల్ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీంతో దంతాల సున్నితత్వం మరింత పెరుగుతుంది.



## గ్రీన్ టీ..

గ్రీన్ టీ తాగడం కూడా దంతాల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం గ్రీన్ టీలో ఉండే కొన్ని సమ్మేళనాలు దంతాల సున్నితత్వాన్ని తగ్గించడంలో సహాయపడే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటితో నోరు పుక్కిలించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నోటిలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడి, బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించడంలో తోడ్పడుతుంది. దంతాలను తెల్లగా మార్చే (టీత్ వైటెనింగ్) ఉత్పత్తులు లేదా ఆల్కహాల్ అధికంగా ఉండే మౌత్‌వాష్‌లను తరచూ ఉపయోగించడం తగ్గించాలి. ఇవి కొందరిలో దంతాల సున్నితత్వాన్ని మరింత పెంచే అవకాశం ఉంటుంది. అవసరమైతే సహజ పదార్థాలతో తయారైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించడం మంచిది.

## లవంగాలు..

లవంగం లేదా లవంగ నూనె కూడా దంతాల సున్నితత్వం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తాత్కాలికంగా తగ్గించడంలో ఉపయోగపడుతుంది. లవంగంలో ఉండే సహజ సమ్మేళనాలు నొప్పిని తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. దంతాల సున్నితత్వం తరచూ వేధిస్తుంటే లేదా నొప్పి ఎక్కువగా ఉంటే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా దంత వైద్యుడిని సంప్రదించడం అవసరం. సరైన కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్య మరింత తీవ్రమవకుండా నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# దగ్గిన ప్రతిసారి తలనొప్పి వస్తుందా.. అయితే ఈ సమస్యలు ఉన్నాయోమో పరిశీలించండి..


వర్షాకాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తాయి. అయితే దగ్గిన ప్రతిసారి తలనొప్పి రావడం మాత్రం సాధారణ విషయం కాదు. చాలా సందర్భాల్లో ఇది తాత్కాలికంగా ఉండి ప్రమాదకరం కాకపోయినా, కొన్నిసార్లు మెదడు లేదా నరాల వ్యవస్థకు సంబంధించిన తీవ్రమైన సమస్యలకు సంకేతంగా ఉండే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కొత్తగా ప్రారంభమైన లేదా తీవ్రంగా ఉన్న దగ్గుతో కూడిన తలనొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, గట్టిగా నవ్వినప్పుడు లేదా మలవిసర్జన సమయంలో ఒత్తిడి పెట్టినప్పుడు తలలో అకస్మాత్తుగా నొప్పి రావడాన్ని కఫ్ హెడేక్ అంటారు. ఇది ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి ప్రైమరీ కఫ్ హెడేక్, మరొకటి సెకండరీ కఫ్ హెడేక్. ఈ రెండింటి మధ్య తేడాను గుర్తించడం చికిత్సలో కీలకంగా ఉంటుంది.

## తలనొప్పి వస్తే ఏంటి అర్థం..

గట్టిగా దగ్గినప్పుడు ఛాతీ, పొత్తికడుపు భాగాల్లో ఒత్తిడి ఒక్కసారిగా పెరుగుతుంది. ఈ ఒత్తిడి తాత్కాలికంగా మెదడులో రక్తప్రసరణ, ద్రవాల ప్రవాహంపై ప్రభావం చూపుతుంది. దీంతో అకస్మాత్తుగా తలనొప్పి వస్తుంది. ప్రైమరీ కఫ్ హెడేక్‌కు ఇదే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఈ నొప్పి సాధారణంగా ఒక్కసారిగా మొదలై, పదునుగా లేదా గుచ్చుకున్నట్లుగా అనిపిస్తుంది. కొన్ని సెకన్ల నుంచి కొన్ని నిమిషాల్లోనే తగ్గిపోవడం దీని ప్రత్యేకత. అయితే అన్ని కఫ్ హెడేక్‌లు ప్రమాదరహితమైనవి కావు. కొన్నిసార్లు మెదడులో లేదా దాని చుట్టూ ఉన్న నిర్మాణాల్లో సమస్యలు, సెరెబ్రోస్పైనల్ ద్రవ ప్రవాహంలో లోపాలు, నిర్మాణపరమైన మార్పులు లేదా అరుదుగా మెదడు కణితి వంటి కారణాల వల్ల కూడా సెకండరీ కఫ్ హెడేక్ వస్తుంది. ఈ సందర్భాల్లో దగ్గు అసలు కారణం కాకుండా, ఇప్పటికే ఉన్న సమస్యను బయటపెట్టే ట్రిగ్గర్‌గా పనిచేస్తుంది. సెకండరీ కఫ్ హెడేక్ సాధారణంగా ఎక్కువసేపు కొనసాగుతుంది. దీంతోపాటు ఇతర నరాల సంబంధిత లక్షణాలు కూడా కనిపిస్తాయి. ముఖ్యంగా తల తిరగడం, నడవడంలో సమతుల్యత కోల్పోవడం, చూపు మసకబారడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, తిమ్మిరి, పదేపదే వాంతులు, గందరగోళం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## తీవ్రత ఎక్కువగా ఉంటే..

దగ్గుతో వచ్చే తలనొప్పి మొదటిసారిగా కనిపించినప్పుడు, గతంతో పోలిస్తే తీవ్రంగా ఉన్నప్పుడు, కొన్ని నిమిషాలకంటే ఎక్కువసేపు కొనసాగినప్పుడు లేదా జ్వరంతో పాటు వచ్చినప్పుడు కూడా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. అలాగే స్పృహ తప్పడం, చూపు సమస్యలు, చేతులు లేదా కాళ్లలో బలహీనత వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి వెళ్లాలి. కఫ్ హెడేక్ కారణాన్ని గుర్తించేందుకు వైద్యులు ముందుగా లక్షణాలు, వైద్య చరిత్రను



పరిశీలిస్తారు. అవసరమైతే ఎంఆర్ఐ లేదా సీటీ స్కాన్ వంటి ఇమేజింగ్ పరీక్షలు సూచిస్తారు. వీటి ద్వారా మెదడులో నిర్మాణపరమైన మార్పులు, సెరెబ్రోస్పైనల్ ద్రవ ప్రవాహంలో సమస్యలు లేదా ఇతర వ్యాధులను గుర్తించే అవకాశం ఉంటుంది. చికిత్స పూర్తిగా కఫ్ హెడేక్ రకంపై ఆధారపడి ఉంటుంది.

## సెకండరీ కఫ్ హెడేక్ ఉంటే..

ప్రైమరీ కఫ్ హెడేక్‌కు తలనొప్పి తీవ్రత, తరచుదనాన్ని తగ్గించే మందులు ఇస్తారు. కొంతమందిలో కాలక్రమేణా ఈ సమస్య స్వయంగా తగ్గిపోతుంది. సెకండరీ కఫ్ హెడేక్‌లో మాత్రం అసలు కారణమైన వ్యాధికి చికిత్స చేయాల్సి ఉంటుంది. సమస్య స్వభావాన్ని బట్టి మందులు, న్యూరాలజీ నిపుణుల చికిత్స లేదా కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స కూడా అవసరం అవుతుంది. కేవలం నొప్పిని తగ్గించడం కాకుండా, దానికి కారణమైన సమస్యను గుర్తించి చికిత్స చేయడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. దగ్గిన ప్రతిసారి తలనొప్పి వస్తే దానిని చిన్న సమస్యగా తీసుకుని స్వయంగా మందులు వాడకూడదు. ముఖ్యంగా కొత్తగా ప్రారంభమైన, తీవ్రమైన లేదా ఇతర నరాల సంబంధిత లక్షణాలతో కూడిన తలనొప్పి ఉంటే వెంటనే వైద్య సలహా తీసుకోవడం ద్వారా తీవ్రమైన సమస్యలను ముందుగానే గుర్తించి సరైన చికిత్స పొందే అవకాశం ఉంటుంది.

# టీమిండియా ఫుల్ బిజీ.. 17 రోజుల్లో 4 సిరీస్‌లు.. షెడ్యూల్ చూస్తే షాకే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను 1--0 తేడాతో కైవసం చేసుకున్న భారత జట్టు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటుంది. రాబోయే వారం నుంచి టీమిండియా క్రీడా చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా అత్యంత బిజీ షెడ్యూల్‌ను ఎదుర్కోబోతోంది. క్రికెట్ చరిత్రలోనే మొదటిసారిగా ఒకే క్యాలెండర్ నెలలో, కేవలం 17 రోజుల వ్యవధిలో (సెప్టెంబర్ 13 నుంచి 30 వరకు) నాలుగు వేర్వేరు అంతర్జాతీయ సిరీస్‌లలో భారత జట్టు తలపడనుంది. ఇది అభిమానులకు నాన్-స్టాప్ వినోదాన్ని పంచడంతో పాటు ఇండియన్ క్రికెట్‌లో సరికొత్త మైలురాయిగా నిలవనుంది.

**ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20లు.. జపాన్‌తో చారిత్రాత్మక మ్యాచ్:**

ఈ షెడ్యూల్ సెప్టెంబర్ 13న ఆఫ్ఘనిస్తాన్‌తో ప్రారంభమయ్యే 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో షురూ కానుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం వేదికగా సెప్టెంబర్ 13, 15, 17 తేదీలలో ఈ పోరు కొనసాగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే సెప్టెంబర్ 22వ తేదీన జపాన్ మెన్స్ జట్టుతో టీమిండియా ఏకైక టీ20 మ్యాచ్ ఆడనుంది. క్రికెట్ చరిత్రలోనే భారత జట్టు జపాన్‌తో అంతర్జాతీయ మ్యాచ్‌లో పోటీపడటం ఇదే ఫస్ట్ టైమ్ కావడం విశేషం.

**ఆసియా క్రీడల్లో స్వర్ణంపై కన్నేసిన భారత్:**

సెప్టెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక ఆసియా క్రీడలు (గాంఘుఅ +ుఎవం 2026) మెన్స్ క్రికెట్ ఈవెంట్‌లోనూ టీమిండియా తమ సత్తా చాటేందుకు రెడీ అయింది. ఈ టోర్నమెంట్‌లో సెప్టెంబర్ 24న ఆఫ్ఘనిస్తాన్-జపాన్ మ్యాచ్‌తో పోటీలు ప్రారంభం కాగా, పాయింట్ల ఆధారంగా నేరుగా అర్హత సాధించిన భారత జట్టు సెప్టెంబర్ 28వ తేదీన జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌తో తన ఆసియా క్రీడల ప్రస్థానాన్ని ప్రారంభించనుంది.

**వెస్టిండీస్‌తో వన్డే, టీ20 ధమాకా.. సెప్టెంబర్ 27 నుంచి షురూ:**

ఈ సిరీస్‌లు ఒకవైపు కొనసాగుతుండగానే, సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో 3 వన్డేలు, 5 టీ20ల సుదీర్ఘ సిరీస్ స్టార్ట్ కానుంది. మొదటి వన్డే సెప్టెంబర్ 27న, రెండో వన్డే సెప్టెంబర్ 30న జరగనుండగా, ఆఖరి వన్డే అక్టోబర్ 3న షెడ్యూల్ చేయబడింది. వన్డే సిరీస్ ముగిసిన వెంటనే ఇరు జట్ల మధ్య పొట్టి ఫార్మాట్ పోరు ప్రారంభమైవనుంది. ఇలా ఒకే నెలలో నాలుగు వేర్వేరు సిరీస్‌లలో పాల్గొంటూ బీసీసీఐ (దీజజ×) సృష్టించనున్న ఈ అరుదైన రికార్డ్ క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.

## 13 జట్లు, 163 మ్యాచ్‌లు: అక్టోబర్ 10 నుంచి ఫుట్‌బాల్ ధమాకా..

# ఇండియన్ సూపర్ లీగ్ 2026-27 షెడ్యూల్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ సూపర్ లీగ్ 2026-27 సీజన్ ప్రారంభ తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. ఈ కొత్త సీజన్ అక్టోబర్ 10వ తేదీ నుంచి ప్రారంభమై మే 2027 వరకు సుదీర్ఘంగా 8 నెలల పాటు కొనసాగనుంది. సాంప్రదాయక హోమ్ అండ్ అవే ఫార్మాట్‌లో మొత్తం 13 జట్లు 163 మ్యాచ్‌ల్లో తలపడనున్నాయి. లీగ్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచే జట్టు షీల్డ్ విన్నర్స్ గా నిలిచి అధికారిక ఐఎస్ఎల్ ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, ఆసియా ఖండస్థాయి టోర్నీల్లో ( ఆడే అర్హత సాధిస్తుంది. అలాగే పాయింట్ల పట్టికలో టాప్-6లో నిలిచిన జట్లు ఐఎస్ఎల్ కప్ కైవసం చేసుకునేందుకు ప్లేఆఫ్స్ ఆడనున్నాయి. ఈసారి ఐఎస్ఎల్ సరికొత్త 'క్లబ్-లెడ్ మోడల్' విధానంలో నిర్వహించబడుతోంది. దీని ప్రకారం లీగ్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలు, వ్యూహాత్మక దిశానిర్దేశాలు నేరుగా ఆయా ఫుట్‌బాల్ క్లబ్‌ల చేతిలోనే ఉంటాయి. భారతీయ ఫుట్‌బాల్ ప్రతిభను ప్రోత్సహించడం, పటిష్టమైన క్యాలెండర్‌ను రూపొందించడం, పెట్టుబడులను పెంచడం ద్వారా దేశంలో ఫుట్‌బాల్ క్రీడకు స్థిరమైన భవిష్యత్తును అందించడమే ఈ నూతన విధానం ప్రధాన లక్ష్యం.

**ఐఎఫ్ఎల్ విజేతపై క్రమశిక్షణా వేటు:**

2025-26 ఇండియన్ ఫుట్‌బాల్ లీగ్ టైటిల్ గెలుచుకుని ఐఎస్ఎల్‌కు ప్రమోషన్ సాధించిన డైమండ్ హార్బర్ ఎఫ్‌సీకి ఊహించని షాక్ తగిలింది. రూల్స్ ప్రకారం చెల్లించాల్సిన పరిపాలనా రుసుము ను గడువులోగా చెల్లించడంలో విఫలమవడంతో ఆ జట్టుపై నిర్వహణ మండలి చర్యలు తీసుకుంది. ప్రమోషన్ అండ్ రెలిగేషన్ నిబంధనల ప్రకారం ఈ సీజన్‌లో డైమండ్ హార్బర్ ఎఫ్‌సీకి ఎలాంటి పాయింట్లు కేటాయించలేదు. పాయింట్ల పట్టికలో ఆటోమేటిక్‌గా చివరి స్థానంలో నిలవనున్న ఈ జట్టు, 2027-28 సీజన్‌కు ఐఎస్ఎల్ హోదాను కోల్పోయి తిరిగి ఐఎఫ్ఎల్‌కే పరిమితం కానుంది.

**రంగంలోకి 13 జట్లు:**

ఈ రాబోయే ఐఎస్ఎల్ 2026-27 పోరులో పాల్గొనే 13 జట్ల వివరాలు ఇవే:

బెంగళూరు ఎఫ్‌సీ, చెన్నైయిన్ ఎఫ్‌సీ, ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సీ, ఎఫ్‌సీ గోవా, ఇంటర్ కాశీ ఎఫ్‌సీ

కేరళ బ్లాస్టర్స్ ఎఫ్‌సీ, మోహన్ బగాన్ సూపర్ జెయింట్, ముంబై సిటీ ఎఫ్‌సీ, నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ

ఒడిశా ఎఫ్‌సీ, పంజాబ్ ఎఫ్‌సీ, స్పోర్టింగ్ క్లబ్ ఢిల్లీ, చర్చిల్ బ్రదర్స్ ఎఫ్‌సీ

ఈ టోర్నీలో పాల్గొంటున్న చర్చిల్ బ్రదర్స్ ఎఫ్‌సీ క్లబ్ భాగస్వామ్యం మాత్రం అధికారిక రెగ్యులేటరీ ఆమోదాలకు లోబడి ఉండనుండటం గమనార్హం. భారీ మార్పులతో ప్రారంభమవుతున్న ఈ 8 నెలల సుదీర్ఘ ఫుట్‌బాల్ పండుగ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.


# సీఎస్కే కెప్టెన్ మారనున్నాడా? తెరపైకి మరో స్టార్ బ్యాటర్ పేరు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) కెప్టెన్సీపై ఆసక్తికర చర్చ మొదలైంది. గత మూడు సీజన్లుగా జట్టు ప్లేఆఫ్స్‌కు చేరకపోవడంతో నాయకత్వంలో మార్పు అవసరమని మాజీ భారత ఓపెనర్ సదగోపన్ రమేశ్ అభిప్రాయపడ్డారు. కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్‌కు బదులుగా సంజూ శాంసన్‌ను ఎంపిక చేయాలని సూచించారు. సంజూ అద్భుతమైన టీమ్ ప్లేయర్ అని ఆయన పేర్కొన్నారు.గత మూడు ఐపీఎల్ సీజన్లలో సీఎస్కే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. దీనికి తోడు 2026 సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జట్టులో సంజూ శాంసన్ చేరడం కెప్టెన్సీ మార్పుపై ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది.

"సీఎస్కే కెప్టెన్సీ కోసం పలు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కనిపిస్తోంది. మార్పు అవసరమా అనే అంశంపైనా ఆలోచిస్తోంది. సంజూ శాంసన్‌ను కెప్టెన్‌గా పరిగణించాలి. అతను అద్భుతమైన టీమ్ ప్లేయర్" అని సదగోపన్ రమేశ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నారు.ఐపీఎల్‌లో సంజూ శాంసన్ కెప్టెన్‌గా 66 మ్యాచ్‌లకు నాయకత్వం వహించారని, అందులో 33 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారని రమేశ్ గుర్తుచేశారు. అంటే అతని విజయాల శాతం 50గా ఉందన్నారు. అతని నాయకత్వంలో రాజస్థాన్ రాయల్స్ ఒకసారి ఫైనల్‌కు చేరడంతో పాటు మరోసారి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిందని తెలిపారు.అయితే సంజూను కెప్టెన్‌గా నియమించినంత మాత్రాన సీఎస్కే సమస్యలన్నీ పరిష్కారం కావని రమేశ్ స్పష్టం చేశారు. జట్టులో ఇంకా చాలా మార్పులు అవసరమని చెప్పారు.మరోవైపు రుతురాజ్ గైక్వాడ్ 2026 ఐపీఎల్‌లో 337 పరుగులు మాత్రమే చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 28గా ఉంది. పవర్‌ప్లేలో బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లలో అత్యల్ప స్ట్రైక్‌రేట్ నమోదు చేసిన వారిలో రుతురాజ్ ఉన్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పిస్తే బ్యాటర్‌గా మరింత స్వేచ్ఛగా ఆడే అవకాశం ఉంటుందని మాజీ భారత క్రికెటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ కూడా గతంలో అభిప్రాయపడ్డారు. కెప్టెన్సీ నుంచి తప్పించడం రుతురాజ్‌కు, సీఎస్కేకి ప్రయోజనకరమేనని అన్నారు.

# గూగుల్ లో నా పేరు కొడితే.. అదే నా లైఫ్ లో ఎపిక్ మూమెంట్: వైష్ణవి చైతన్య







బేబీ సినిమాతో యూత్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ వైష్ణవి చైతన్య.. ఇప్పుడు వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. ఆనంద్ దేవరకొండతో కలిసి బేబీలో నటించి సూపర్ హిట్ అందుకున్న ఆ జోడీ.. మరోసారి ఎపిక్: ఫస్ట్ సెమిస్టర్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 90ం మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ తో గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య హాసన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా హైదరాబాద్ లో జరిగిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో వైష్ణవి చైతన్య తన సినీ జర్నీ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఓ సంఘటనను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు 'నిన్ను ఎవరు గుర్తుపడతారు? గూగుల్ లో నీ పేరు కొడితే నీ గురించి వస్తుందా?' అంటూ తనను ప్రశ్నించారని తెలిపారు. ఆ మాటలు ఎంతో బాధపెట్టాయని చెప్పారు. అయితే అదే ప్రశ్నకు ఇప్పుడు తన విజయమే సమాధానంగా మారిందన్నారు. 'ఒకప్పుడు నన్ను ఎవరు గుర్తుపడతారా? అని అడిగారు. గూగుల్ లో నీ కోసం వస్తుందా' అని ప్రశ్నించారు. అప్పుడు చాలా బాధపడ్డాను. కానీ ఇప్పుడు గూగుల్‌లో వైష్ణవి చైతన్య అని పేరు టైప్ చేస్తే.. నా గురించి పూర్తి వివరాలు వస్తాయి. ఇదే నా జీవితంలో ఎపిక్ మూమెంట్ అని వైష్ణవి చెప్పుకొచ్చారు.తన కెరీర్ లో సాధించిన గుర్తింపును ఆమె ఎమోషన్ తో పంచుకున్నారు. ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కు చీఫ్ గెస్ట్ గా వచ్చిన రష్మిక మందన్నకు వైష్ణవి ప్రత్యేకంగా థ్యాంక్స్ తెలిపారు. నేషనల్ క్రష్ నుంచి నేషనల్ స్టార్ గా ఎదిగిన రష్మిక ప్రయాణం తనతో పాటు ఎంతో మంది అమ్మాయిలకు ఇన్స్పిరేషన్ అని అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ స్పెషల్ టాలెంట్ ఉంటుందని, మరొకరిలా మారాల్సిన అవసరం లేదనే విషయాన్ని రష్మిక తన ప్రయాణంతో నిరూపించారని ప్రశంసించారు.బేబీ సినిమా నుంచి ఆనంద్ దేవరకొండ తనకు తెలుసని, అప్పటికి ఇప్పటికీ ఆయనలో పెద్దగా మార్పు కనిపించలేదని వైష్ణవి తెలిపారు. 'ఆయన నుంచి నేను ఒక విషయం నేర్చుకున్నాను. మన చుట్టూ ఉన్నవారు ఎదిగితే మనం కూడా సంతోషించాలి. ఆనంద్ చాలా రేర్ పర్సన్' అని అన్నారు. ఎపిక్ దర్శకుడు ఆదిత్య హాసన్ తనకు బెస్ట్ ఫ్రెండ్, ఫేవరెట్ డైరెక్టర్ అని వైష్ణవి తెలిపారు. సెట్స్ లో ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని, అవసరమైన విషయాలను స్పష్టంగా వివరించడంతో పాటు దర్శకుడిలా కాకుండా మంచి స్నేహితుడిగా తనకు అండగా నిలిచారని చెప్పారు. సినిమాలో తనను ఎంపిక చేసినందుకు థ్యాంక్స్ తెలిపారు.'ఈవెంట్ కు గెస్టులుగా వచ్చిన వారందరికీ థ్యాంక్స్. శివ నిర్వాణ సార్.. ఇరుముడి సక్సెస్ అయినందుకు కంగ్రాట్స్. మా అమ్మమ్మ కూడా ఆ సినిమాకు వచ్చింది. మూవీ చూసి ఎమోషనల్ అయింది. ప్రతి రోజూ ఇరుముడి సాంగ్స్ అండ్ వైబ్ ఉంటుంది. యాలోయాలో సాంగ్ అయితే సూపర్. శివ సార్.. నాకు టక్ జగదీష్ మూవీ జర్నీ గుర్తుంది. ఎప్పటికీ గుర్తుంటుంది. బేబీ తర్వాత నాకు మీ నుంచి వచ్చిన కాల్ రోజు కూడా గుర్తుంది. మాటలు కూడా గుర్తున్నాయి' అని వైష్ణవి తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965